# TAM పత్రిక

JULY 2018 VOLUME: 4 ISSUE: 3

ముగ్గురు 17
లేటు వయసు ప్రేమ 23
సామి శంకరా 27
నా ఉబర్ అనుభవాలు 30



## మేరీలాండ్ తెలుగు సంఘం పత్రిక

# ADVISORY BOARD



**Dr. Yadla Hema Prasad**



**Dr. Narisetti Innaiah**



**Mr. J Subbarayudu**



**Smt. Rajashree Pakala**



**Mr. Meer Abdullah**

ఎల్లప్పుడూ విలువైన సలహాలు ఇస్తూ, అన్ని రకాలుగా సహాయం అందించే మా సలహా మండలి సభ్యులు శ్రీ యడ్ల హేమ ప్రసాద్ గారికి, శ్రీ నరిసెట్టి ఇన్నయ్య గారికి, శ్రీ జక్కంపూడి సుబ్బారాయుడు గారికి, శ్రీమతి రాజశ్రీ గారికి, శ్రీ మీర్ అబ్దుల్ల గారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

# FOUNDERS





**Srinivas Kukatla**
**Founder**





**Srini Samineni**
**Co-Founder**



**Venkat Yarram**
**Co-Founder**



**Suresh Geda**
**Co-Founder**

శ్రీనివాస్ కూకట్ల, శ్రీనివాస్ సామినేని, వెంకట్ యర్రం, సురేష్ గెడ...ఈ నలుగురు TAM కు నాలుగు స్థంబాలై మేరీలాండ్ లోని తెలుగు వారందరినీ ఒక్క తాటి పైకి తెచ్చే కార్య సాధనలో విజయవంతమయ్యారు. వీరి కృషికి ఫలితంగా ఆగస్టు 15, 2015 న TAM ఆవిర్భవించింది. మేరీలాండ్ లోని తెలుగు వారందరికీ సుపరిచితులైన వీరి స్నేహభావమే ఎన్నో కుటుంబాలను TAM సభ్యులుగా చేసింది. పదవులతో సంబంధం లేకుండా మేరీలాండ్ లోని తెలుగు వారి మధ్య సత్సంబంధాలు ఉండే విధంగా వీరు ఎల్లప్పుడూ పాటు పడతారు.

# BOARD OF DIRECTORS



Raj Yaramala - Chairman



Kalyani - Secretary



Suma Donga



Jagadish Ganapathinedi



Anuradha Oruganti



Venkat Naraharisetty



Rakesh Madhav



Srini Samineni

# EXECUTIVE COMMITTEE



Suresh Geda
President



Subbu Sista -
Previous President



Naga Prasad Ganapaneni
Vice President



Murali Batchu
General Secretary



Venkat Kukatla
Jt. Secretary



Nagaraju Krishna
Treasurer



Kiran Velivelli
Jt. Treasurer

# TAM పత్రిక

**జులై 2018**

ప్రధాన సంపాదకులు
Editor in Chief
**రాజశేఖర్ చెరుకూరి**


నిర్వాహక సంపాదకులు
**శ్రీనివాసరావు దామా**

The opinions expressed in TAM Patrika belong to the individual authors & do not necessarily reflect those of TAM or The Editorial Board.

**TAM Patrika**
**Telugu Association of Maryland**
tampatrika@tamaryland.org
info@tamaryland.org

## ... విషయ సూచిక ...

| | |
|---|---|
| అధ్యక్షుని సందేశం | 5 |
| సంపాదకీయం | 6 |
| సీతారామ కళ్యాణం | 7 |
| TAM ఆపన్న హస్తం | 14 |
| ముగ్గురు (కథ) | 17 |
| లేటు వయసు ప్రేమ (కథ) | 23 |
| సామి శంకరా (కవిత) | 27 |
| నా ఉబర్ అనుభవాలు | 30 |
| తైల వర్ణ చిత్రాలు | 32 |
| ఈద్ ముబారక్ | 36 |
| TAM Helpline | 41 |
| TAM వంటిల్లు | 42 |
| Crossword | 47 |



# Telugu Association of Maryland
## మేరీలాండ్ తెలుగు సంఘం



## అధ్యక్షుని సందేశం

పచ్చటి పొలాలు... దండిగా పండే వరి... చక్కటి తోటలు.. చేపల చెరువులు... అన్నింటికీ మించి ఆత్మీయుల అంతులేని అభిమానం... ఇదీ కళ్ళు మూసుకుంటే నాకు కనిపించే మా గోదావరి. మరి అలాంటి కోనసీమను, తెలుగింటిని వదిలి అమెరికా లాంటి దూరదేశానికి రావల్సి వస్తుందని పదమూడేళ్ళ క్రితం కల్లో కూడా అనుకోలేదు. కాల మహిమో కంప్యూటర్ చలవో సగటు తెలుగు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లలా నేను కూడా అమెరికా వచ్చాను. డబ్బుకి ఈ దేశంలో కరువు లేకపోయినా...డబ్బుని మించినవెన్నో కోల్పోయిన భావన మొదట్లో కలిగేది. మనుషులందరూ మీటలు నొక్కే యంత్రాల్లా కనపడేవారు. దీని నుండి బయటపడే మార్గం ఏమిటా అని ఆలోచిస్తే చుట్టూ ఉన్న తోటి తెలుగు వారే సమాధానంగా కనపడ్డారు. తెలుగు నేలని వదిలానే కానీ...తెలుగుదనాన్ని కాదు కదా అని మనసుకి స్ఫురించింది. మందితో మమేకమైతే కోల్పోయినవన్ని తిరిగి వస్తాయి అనిపించింది. అనుకున్నదే తడవుగా స్నేహితులతో కలిసి చిన్న చిన్న సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం...తెలుగు సంస్థల్లో సభ్యుడిగా చేరి తెలుగు వారితో కలిసి నడవడం చాలా ఆనందాన్నిచ్చాయి.

తెలుగుదనంతో పాటు తెలుగు వారు ఎప్పుడూ కోరుకునేది తెలుగింటి కమ్మటి భోజనం. అమ్మ చేతి వంటను మరిపించలేక పోయినా సాధ్యమైనంత వరకు నేను పని చేసిన సంస్థల్లోని కార్యక్రమాల్లో తెలుగు వారి రుచులైన పూతరేకులు, ఉలవచారు నుండి రాగి సంకటి, కొత్త మామిడికాయ పచ్చడి వరకు అవసరమైతే భారత దేశం నుంచి ఎన్నో ప్రయాసలకోర్చి తెప్పించిన సందర్భాలు కోకొల్లలు. మంచి భోజనం ద్వారా వచ్చే ఆశీర్వాదం మరియు మంచి పనుల చేత కలిగే ఆశీస్సులకు మించిన అదృష్టం కంటే ఇంకేమీ గొప్పవి కావని నా ప్రగాఢ విశ్వాసం.

ఎన్ని సంస్థల్లో పని చేసినా మేరీలాండ్ తెలుగు సంఘం (TAM) లో పనిచేసే అవకాశం కలగడం ఒక మరిచిపోలేని అనుభూతి. దీని స్థాపనలో కూడా నేను భాగస్వామినవ్వడం నా అదృష్టం. కుల మతాలకు, ప్రాంతీయవాదాలకు అతీతంగా, సేవా భావం మెండుగా కలిగిన సభ్యులతో నిండిన TAM సంస్థలో ఎన్నో పదవుల్లో పని చేసి 2017-18 కి గాను అధ్యక్షుడిగా ఎన్నికవడం ఎంతో గర్వంగా ఉంది. అంతే కాదు..ఇది మరింత బాధ్యతను పెంచింది. గొప్ప స్నేహితులను, అభిమానాన్ని, ప్రేమను, గౌరవాన్ని ఇచ్చి, కన్న వారికి, ఊరికీ దూరంగా ఉన్నానన్న భావన తొలగిస్తూ స్వంత కుటుంబాన్ని మరపించే TAM అభివృద్ధికి సహాయపడుతూ, మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొనడానికి విశేష కృషి చేస్తానని, తెలుగు సంస్కృతీ సాంప్రదాయాలకు గౌరవాన్ని తీసుకొచ్చే పనులు చేస్తానని...ఈ సందర్భంగా మాట ఇస్తున్నాను. అలాగే తెలుగు సంఘాలంటే చిన్న చూపు చూసే కొందరి అభిప్రాయాలు మార్చే దిశగా సంస్థని ముందుకు తీసుకెళతానని వాగ్దానం చేస్తున్నాను.



ఇట్లు..మీ..

సురేష్ గెడా

## సంపాదకీయం



# ఘనం ... తెలుగు సంఘం

ప్రపంచంలో అన్నిటి కంటే వేగంగా ప్రయాణించే రాకెట్ పేరేమిటో తెలుసా?... ఏంటి బుర్రకి పని చెబుతున్నారా? అయితే మీరు తెలుగు మీడియాని ఫాలో అవకుండా మంచి పనే చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా చికాగో X రాకెట్ పేరుతో జరుగుతున్న చర్చ అనబడు రచ్చ గురించి ఎంత చెప్పినా తక్కువే. తెలుగు సంఘాలను విలన్లుగా చిత్రీకరించే వీరి ప్రయత్నం కడు ఆక్షేపణీయం.

**ఇది మీడియాకు మేత, జనాలకు మోత, నిజమైన వేలాది తెలుగు సంఘాల సేవకులకు గుండె కోత.**

సొంత పనులు మానుకుని రక్త దానాలు, బోన్ మారో డ్రైవ్ లు, మాతృభూమిలో అనాథలకు చేయూత, పిల్లల చదువులకు ఆర్థిక సాయం, ఆరోగ్య సదస్సులు, అమెరికాలో సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా సంస్కృతి పరిరక్షణ, తెలుగు భాషా శిక్షణ, దుర్ఘటనలో చనిపోయిన వారి దేహాలను మాతృభూమికి తక్షణం తరలించే తోడ్పాటు, వీటన్నింటికీ అహర్నిశలు పాటుపడుతున్న సభ్యుల కష్టం కొందరు గంజాయి మొక్కలు చేసిన చెడ్డ పనితో సమూలంగా నాశనమా? ఇన్నాళ్ళు మనం చేసిన మంచి పనులు హుష్ కాకా? ఎవరో కొందరు మదగజాలు చేసిన నికృష్టాలకు అమెరికాలోని తెలుగు సంఘాల వారందరూ బలి పశువులా? పళ్ళు ఉన్న చెట్టుకే రాళ్ళు అన్నట్టు...అమెరికాలో తుమ్మినా.. దగ్గినా.. H1B గురించి ఎటువంటి ప్రకటన వచ్చినా... మీడియా చేతికి కొబ్బరి కాయ దొరికినట్లే...ఒక వారం రోజులు వారికి పండుగే..

ఒక చెడ్డ పని అనంతమైన మంచిని సమూలంగా నాశనం చేసేంత గొప్పదా?.. కానే కాదు. అయితే ఇది ఒక ప్రమాద ఘంటికగా భావించి మరింత జాగ్రత్తగా ముందుకు వెళ్ళాలి తెలుగు సంఘాలు. ఆర్టిస్టుల పేరుతో తెలుగు సంఘాల చుట్టూ తిరిగే వారితో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం తట్టి చెబుతుంది ఈ సంఘటన. అసలు తెలుగు సంఘాలు ఈ కథానాయికలను ఆహ్వానించే పేరుతో గ్లామర్ మీద పెడుతున్న ఖర్చు కూడా మరిన్ని మంచి పనులు చేయడానికి ఉపయోగించి యదార్థలోకం లోకి రావడం మంచిది. కళాకారులను ప్రేమించవచ్చు కానీ వారి ఆకారాలను కాదు. అమెరికా వచ్చే వారందరూ దాదాపుగా ఉన్నత చదువులు చదివిన వారే. మంచి కుటుంబ నేపథ్యం ఉన్న వారే. మంచి చదువు మనిషికి మంచి విలువలను నేర్పుతుంది అనేది చిరకాల సత్యం. మరి ఇప్పుడు విలువల వలువలు ఊడదీసే పనులు చేయడం సమంజసం కాదు. డబ్బుకి ఆశపడి ఒళ్ళు అమ్ముకునే వారి కంటే... ఆ ఉద్దేశంతో వారిని చూసే ఉన్నత విద్యావంతులదే ప్రధాన తప్పు. వీరు వేలల్లో ఒకరే ఉంటారు. కానీ వేలాది మందికి మచ్చ తెస్తారు. మనకి ఇందులో పాత్రలు లేకపోయినా మనకు తెలిసిన వారయినా, మరెవరైనా ఇటువంటి వాటి జోలికి వెళ్ళకుండా నివారించాలి. అప్పుడే మంచి పనులు చేసే తెలుగు సంఘాలకు మనుగడ.

ఇంటికీ, ఆత్మీయులకు దూరంగా నివసించే తెలుగు వారందరికీ తెలుగు సంఘాలు ఒక ఊరట. మంచి స్నేహితులను ఇవ్వడమే కాకుండా, తెలుగు కుటుంబాల మధ్య స్నేహాన్ని పెంపొందిస్తూ భవిష్యత్తు తరాల తెలుగు వారికి ఒక భరోసాగా నిలబడుతూ ముందుకు సాగే ఈ వ్యవస్థ యొక్క మనుగడ మన చేతిలో ఉంది. ఇటువంటి టీ కప్పులో తుఫాన్లకు వెరవక మరింత ఉత్సాహంతో ముందుకు సాగుదాం. చెడు ఆలోచనలు ఉన్నవారిని దూరంగా పెట్టి మంచి ఆశయాలతో ముందు సాగే వారిని కలుపుకుంటూ ఏ సదుద్దేశాలతో ఈ సంఘాలను మన ముందు తరాల వారు స్థాపించారో వాటికి అనుగుణంగా ప్రయాణం సాగిద్దాం..



మీ..రాజశేఖర్ చెరుకూరి

ఎడిటర్, TAM పత్రిక



# కమనీయం .. శ్రీ సీతారామ కళ్యాణం



తెలుగు అసోసియేషన్ ఆఫ్ మేరీలాండ్ (TAM) ఆధ్వర్యంలో ఉగాది మరియు శ్రీరామ నవమి వేడుకలు ఎల్లికాట్ సిటీ లో మార్చి 31న బర్లీ మేనర్ మిడిల్ స్కూలు లో వైభవంగా జరిగాయి. తెలుగు వారి నూతన వత్సరాన్ని ఆహ్వానిస్తూ రాములవారు, సీతమ్మ మేరీలాండ్‌లో కొలువుదీరారా అన్నట్లు అంగరంగ వైభవంగా ఈ వేడుకలు నిర్వహించడం జరిగింది.

సీతా రాముల సన్నిధిలో మేరీలాండ్ తెలుగు సభ్యులందరూ ఉత్సాహంగా సమయం గడిపారు. పూజారుల ఆశీర్వచనాలు, మంగళ వాద్యాలు, నాద స్వరాలు, మేళ తాళాలు, హరివిల్లులు, తోరణాలతో తెలుగు వారి మనసులు పులకరించాయి.

మేరీలాండ్ ప్రాంతంలో తొట్ట తొలిసారిగా నిర్వహించబడిన సీతారాముల కళ్యాణం వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించబడటం TAM సంస్థకు గర్వకారణంగా నిలిచింది. దీని వెనుక అధ్యక్షులు సురేష్ గెడా సారధ్యంలోని TAM సభ్యుల అవిరళ కృషి దాగి ఉంది. అద్భుతమైన అలంకరణ కనులవిందు చేయగా చిన్నారులు సాంప్రదాయ నృత్యాలు, హుషారయిన పాటలతో సందడి చేసి అందరినీ అలరించారు.



ఐకమత్యమే మహాబలం అన్న నానుడి నిజం చేస్తూ TAM సభ్యులందరూ ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటూ మమేకమై మనోహరంగా కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. వంశీ గంధం, శాంతి కుప్పిలి మరియు అంతర్యామి సంస్థ కార్యక్రమాన్ని ఆద్యంతం తమ కెమేరా కళ్ళలో బంధించి ముందు కాలాలకు స్మృతులు చేకూర్చారు. చిన్నారులు, పెద్దలు కూడా ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఆ సీతారాములను కళ్ళారా చూసుకుంటూ ఆనందించారు.

పారడైజ్ ఇండియన్ కుజీన్ వారి సహకారంతో రుచికరమయిన భోజనం ఆనందింపచేసింది.

ఇస్కాన్ మరియు సిద్ధి వినాయక ఆలయాల నుండి వచ్చిన పూజారులు ఈ కార్యక్రమం గొప్పగా జరగడానికి చేసిన సహాయం ఎంత చెప్పినా తక్కువే అవుతుంది.  సీతారాముల కళ్యాణంలో ఎందరో జంటలు పాల్గొనగా తొలి జంటగా దగ్గరుండి కళ్యాణం జరిపించే బాధ్యత, అదృష్టం ఫణి మరువాడ, రమణి దంపతులు పొందారు. ఇస్కాన్ ఆలయ పెద్దలు కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న వారందరికీ ప్రసాదం పంచి పెట్టారు.

ఈ సందర్భంగా నిర్వహించిన పాటలు, నృత్య పోటీలలో పాల్గొన్న చిన్నారులకు బహుమతులు అందజేశారు.









స్వాగతం!
TAM
సుస్వాగతం!!
Telugu Association of Maryland


స్వాగతం!
TAM
సుస్వాగతం!!
Telugu Association of Maryland




స్వాగతం!
TAM
సుస్వాగతం!!


స్వాగతం!
TAM
సుస్వాగతం!!
Telugu Association of Maryland


స్వాగతం!
TAM
సుస్వాగతం!!
Telugu Association of Maryland






స్వాగతం!
సుస్వాగతం!!
TAM














HAPPY
UGADI













# Our Proud Sponsors

*Where Flavors Come First !*

*Phone us @ (410) 594 9600*

## Paradise Indian Cuisine

1660 Whitehead CT,
Gwynn Oak, MD 21207
Phone: 410.594.9600 | 410.594.0650
EMail: paradisemaryland@gmail.com
www.paradisemaryland.com

8000 Locust Mill St.
Ellicott City, MD 21043
Phone: 410.203.1115
EMail: info@paradiseellicottcity.com
www.paradiseellicottcity.com

## International Software Systems Inc.

7337 Hanover Pkwy Suite #A, Greenbelt, MD 20770
**Phone:** 301.982.9700
**Fax:** 301.982.0500
**Toll free:** 1.877.982.ISSI
http://www.issi-software.com

# Our Proud Sponsors


C-HIT


- ✓ Health Information Technology
- ✓ Software Engineering
- ✓ Data Management
- ✓ Cloud Engineering
- ✓ Identity and Access Management

**Chags Health Information Technology, LLC (C-HIT)**

**Address:** 10500 Little Patuxent Pkwy, Suite 400, 430 Columbia, MD 21044

**Phone:** 1 (301) 850-0630 | **Fax:** 1 (844) 248-9994

www.chitinc.com


SUBBARAYUDU JAKKAMPUDI

REALTOR® • BROKER

SUN PROPERTIES, INC.

(Licensed in Virginia and Maryland)

Phone: 301-258-9094

Cell: 301-919-2416

Fax: 240-823-1966

subbarayuduj@mris.com

www.jakkampudirealty.com

7425 NEEDWOOD ROAD

ROCKVILLE, MD 20855

REALTOR® MRIS®

# ఏరులై పారిన వర్షం ..TAM ఆపన్న హస్తం

మే 27, 2018. మేరీలాండ్ లోని ఎల్లికాట్ సిటీ డౌన్ టౌన్ లో ఒక చీకటి రోజు. మెమోరియల్ డే లాంగ్ వీకెండ్ లో సేద తీరుదామనుకున్న వారు ఏకబిగిన కురిసిన వర్షంతో తల్లడిల్లారు. రెండేళ్ళ క్రితమే కురిసిన భారీ వర్షంలో నీట మునిగిన ఇళ్ళను చక్కబెట్టుకుని, అప్పుడే ఒక రూపు దిద్దుకున్న ఎల్లికాట్ హిస్టారిక్ సిటీని మళ్ళీ కుంభవృష్టి అతలాకుతలం చేసింది. ఎన్నో ఇళ్ళలోకి నీరు చేరగా, వ్యాపారాలు సైతం దెబ్బతిన్నాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో వారికి తమ వంతు సాయం చేయడానికి చేయి చేయి కలిపి ముందుకు కదిలింది TAM బృందం. తక్షణ సహాయం కింద 900 పౌండ్ల ఆహార పానీయాలను అందజేయడమే కాకుండా ఐదు వేల డాలర్ల డబ్బులను సభ్యుల నుండి మరియు ఇతర తెలుగు మిత్రుల నుండి సేకరించి హోవర్డ్ కౌంటీ ఫ్లడ్ రిలీఫ్ ఫండ్ కు అందించారు. ఆపదలో ఉన్న వారికి తోచిన సహాయం చేయడానికి సహకరించిన మిత్రులందరికీ TAM అధ్యక్షుడు సురేష్ గెడా ధన్యవాదాలు తెలియజేశారు.




HOWARD COUNTY
TELUGU ASSOCIATION OF MARYLAND


HOWARD COUNTY
TELUGU ASSOCIATION
Community Foundation
Five Thousand
#EC Strong 2018





TELUGU ASSOCIATION OF MARYLAND
మేరీలాండ్ తెలుగు సంఘం
TAM
Ellicott City Flood Relief Fund 2018
$5000 Raised!
Thank you
We greatly appreciate for your generous donations
and supporting a good cause.

# ముగ్గురు



- రవి కొప్పరపు

మొన్నామధ్య మా ఆవిడంది నాతో "వచ్చే శనివారం సాయంత్రం మిశ్రా గారింటికి వెళ్ళాలి...గెట్ టుగెదర్...మనమొక డిష్ తీసుకెళ్ళాలి, ఏంచెయ్యమంటావ్?". ఇంట్లో ఎప్పుడూ సోఫాలో ప్రతిష్ఠాపన అయ్యే నన్ను, ఇలా వంట విషయంలో మా ఆవిడ అడగడానికి కారణం ఉంది. వెళ్ళేది ఉత్తర భారతీయుల ఇంటికి..కాబట్టి నా లెవెల్లో టేస్టు, అదీ వుండదని మా ఆవిడ చేసే ఫుడ్డు తింటా ఇలా ఏ పార్టీకి వెళ్ళినా. (నా తిండి తిప్పలు వేరే సంచికలో రాశాలెండి.....' అమెరికా బిచ్చగాడు ').

"రైసు అయిటం చెయ్యి...ఖిచిడీ లాంటిది" ..తను కూడా తెలుగావిడ కాదు కాబట్టి వాళ్ళ వంటకాలనే కొంచెం రుచీ, పచీ వేసి చేస్తుంది నా కోసం...
"ఇంకెవరు వస్తున్నారు?" అనడిగా.
"ఎవరంటే...నవీన్ ఫ్యామిలీ, రోహిత్, నందన్ ఫ్యామిలీ, మనం,.....ఇంకా....ఆ రతన్ కులకర్ణి అని కొత్త ఫ్యామిలీ అట...ఈ మధ్యే వచ్చారు, ఆయన డిఫెన్సు కాంట్రాక్టరు, వాళ్ళావిడ..."
ఇంకా చెప్పుకుపోతోంది...రతన్ కులకర్ణి?? రతన్...ఈ పేరు ఎక్కడ విన్నా?? ఆ..గుర్తొచ్చింది! ఓహ్ మై గాడ్. ...అప్పుడే 20 ఏళ్ళయిందా.??! ....వెంటనే సమైరా కూడా గుర్తొచ్చింది...తను గుర్తుకురాగానే చిన్న చిరునవ్వు..మనస్సు తేలికపడింది...నాలో నేనే నవ్వుకోవడం చూసి అడిగింది మా ఆవిడ ఏంటని?

"రతన్ కులకర్ణి అని ఒకతను నాకు పరిచయం అయ్యాడు 20 ఏళ్ళ క్రితం..అప్పటికింకా మనిద్దరం కలవలేదు... డిగ్రీ అయిన తరువాత పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎంట్రన్సు పరీక్షలు రాయడానికి నేను చాలా ప్రదేశాలు తిరిగా నార్త్ లో....చివరికి మనిద్దరం చదువుకున్న యూనివర్సిటీ లో చేరా...అలాగే ఐఐటి కాన్పూర్ లో పరీక్ష రాయడానికి ట్రైన్ లో వెళ్తున్నప్పుడు పరిచయమయ్యాడు...అతను ఇతనేనా అని అనుకుంటున్నా.."

"మిశ్రాగారావిడన్నారు అతను ఐఐటి లో చదువుకున్నాడని, నీకు తెలిసినతనేనేమో.." నాకు కాఫీ ఇస్తూ అంది.

ఇద్దరం కాఫీ తీసుకొని సోఫాలో కూర్చున్నాం. నేను మా ఆవిడ చెయ్యి పట్టుకొని వేళ్ళు నిమురుతూ చెప్పా..." అప్పుడే సమైరా పరిచయం అయ్యింది...ఆ రోజుల్లో మేము ముగ్గురం బాగా తిరిగాం ఐఐటి క్యాంపస్ లో....బాగా ఫ్రెండ్సు కూడా అయ్యాం...చాలా ఎంజాయ్ చేశాం..మళ్ళీ ఆ తరువాత కలవలేదు..:"

"అర్థమయ్యింది....సమైరా మీకెన్నో గర్ల్ ఫ్రెండు?"
గట్టిగా నవ్వుతూ అన్నా "బాగా కనిపెట్టావ్"
"ఇందులో పెద్ద తెలివి అక్కర్లేదు..పైగా నాకు బోలెడు ఎక్స్ పీరియెన్సు ఉంది...ఇంతకీ ఏమయ్యింది?" అనడిగింది
"సరే చెప్తా...పిల్లలు డిస్టర్బు చెయ్యకుండా వుంటే"
"వాళ్ళు టీవీ చూస్తున్నార్లే...మనం ప్రశాంతంగా ఉండొచ్చు కొంతసేపు"

* * *   * * *   * * *

మా ఊళ్ళో బ్యాచిలర్సు డిగ్రీ అయిన తరువాత అన్నిచోట్ల లాగే ఐఐటికి కూడా అప్లికేషన్ పెట్టాం నేను, మా ఫ్రెండ్సు. పరీక్ష రాయడానికి పిలుపొచ్చింది. అందరమూ ట్రైన్ టిక్కెట్లు బుక్ చేసి బయలుదేరాము. మా గుంపులో మోతీరాం అనేవాడుండే వాడు. మార్వాడీ వాళ్ళు. వాడికి తెలుగు తో పాటు హిందీ కూడా వచ్చు. కాన్పూర్ వెళ్తున్నాం కాబట్టి వాడుండడం మంచిదయ్యింది. సరే అందరం బయల్దేరాం..

వెళ్ళడానికి ఒక రోజున్నర పడుతుంది. ఇంక మేమందరం పిచ్చాపాటి మాట్లాడుకుంటున్నాం బెర్తు లో కూర్చుని. మధ్య ప్రదేశ్ లో (అప్పటికింకా మధ్య ప్రదేశే) ప్రవేశించేసరికి మా బోగీలో మాలాగే ఇంకా స్టూడెంట్లు ఎక్కారు. వాళ్ళతో మేమేమీ మాట్లాడలేదు. వాళ్ళ గొడవ వాళ్ళది, మా గొడవ మాది. కాని తరువాత స్టేషను కొచ్చేసరికి ఎవరో కొంతమంది అమ్మాయిలు మా బోగీ ఎక్కి సరిగ్గా మేముండే బెర్తులకి ఎదురుకుండా కూర్చున్నారు. వాళ్ళు కూడా ఐఐటి కి వెళ్తున్నారని తెలిసింది తరువాత.

కోతి చేతికి కొబ్బరి చిప్ప దొరికనట్టయ్యింది మా పరిస్థితి...మాలో ఎక్కడలేని ఉత్సాహం వచ్చేసింది. చూడడానికి అందరూ బాగున్నారు..కిలకిలమని నవ్వుతున్నారు. ఉత్త ఉత్సాహం వస్తే సరిపోదు కదా..మాట్లాడాలి. మా మోతీరాం గాడికి తప్పితే ఎవ్వరికీ సరిగ్గా హిందీ టకటకమని రాదు. నాకు ఇంగ్లీషు వచ్చు కాని, అమ్మాయిల ముందు ఆ ప్రయోగం చెయ్యలేదు. పైగా ఎలా మొదలెట్టాలి?

ఇవన్నీ తర్జన భర్జనలు పడుతుంటే, ఇంతకు ముందు ఎక్కిన అబ్బాయిల గుంపులో నుండి కొంత మంది వచ్చారు ట్రై చెయ్యడానికి. అంటే కొత్త కోతి గుంపు. వాళ్ళకు హిందీ వచ్చు. సులువుగా పరిచయం చేసుకున్నారు. మేము ఎదవ మొహాలు వేసుకొని ఆ సినిమా చూడడం తప్పితే ఏమీ చెయ్యలేకపోయాము. మా మోతీరాం గాడన్నాడు, నేను వెళ్తానని.. వెళ్ళాడు, ఎవరూ అసలు వాడక్కడున్నాడని కూడా పట్టించుకోలేదు., వెనక్కి వచ్చాడు. మావాళ్ళు వాడి మీద జోకులు,.. మాట్లాడి మాట్లాడి విసుగొచ్చిందా అని. నేను చేసేదేమీలేక కాసేపు డోర్ దగ్గర ఉంటానని చెప్పి వెళ్ళా..

నేనెళ్ళేసరికి అక్కడ ఆల్రెడీ ఎవరో ఉన్నారు, ఆ గుంపులో అతనేనేమో. ఇద్దరం ఒకర్నొకరు చూసుకొని హలో చెప్పుకున్నాం. తన పేరు రతన్ కులకర్ణి అని చెప్పాడు, నా పేరు చెప్పి పరిచయం చేసుకున్నా. అతను కూడా నాలాగే కాస్త గోల నుండి బయటకు వద్దామని వచ్చాడు. ఇద్దరం మాట్లాడుతున్న కొద్దీ బాగానే ఫ్రెండ్సయ్యాము...అలా ఒక గంట మాట్లాడిన తరువాత, ఒక స్టేషన్లో ట్రైను ఆగి బయల్దేరింది.

నేను రతన్ వున్న సీటు దగ్గరకొచ్చి కూర్చున్నా. అతని తో పాటు మాట్లాడుతుంటే తియ్యని కంఠం వినపడింది "ఎక్స్ క్యూస్మి, యే మేరీ సీట్ హై" మేమిద్దరం చూస్తే ఎవరో ఒక అమ్మాయి సూట్కేసులు పట్టుకొని వుంది...మొహం మీద జుట్టు పక్కకి తీసుకుంది....ఎక్కడో సినిమాలో చూసినట్టు వుంది నాకు....ఆ కళ్ళు చందమామ కథల్లో చూడడం తప్ప బయట చూడలేదు..తీసుకున్న జుట్టుకి కూడా తన మీద ఆకర్షణేమో, మళ్ళీ మళ్ళీ వాలుతోంది. నేను తన సీట్లో కూర్చున్నా. నేను లేచి, సారీ చెప్పి హెల్ప్ కావాలా అన్నా. ఫర్లేదంది... నేను, రతన్ మళ్ళీ మాటల్లో పడ్డాం. తను వినిందేమో, మీరు ఐఐటి పరీక్ష రాయడానికి వెళ్తున్నారా అనడిగింది..అవునంటే తను కూడా అందుకే వెళ్తున్నాను అని, మాతో మాటల్లో పడింది..

తన పేరు సమైరా గుప్తా. మేము పరీక్ష ఎలా వుంటుంది, ఏమిస్తారు ఇవన్నీ మాట్లాడుకున్నాము. మేం ముగ్గురం మాట్లాడుకున్న కొద్దీ అర్థమయ్యిందేంటంటే, చదువు విషయమే కాకుండా ఇష్టాలు, అయిష్టాల గురించి కూడా హాయిగా మాట్లాడుకోగలమని. అలా దాదాపు గంటలు కొద్దీ మాట్లాడి, తెచ్చుకున్న భోజనాలు షేర్ చేసుకున్నాము. నాకు చాలా ఆనందమేసింది. పరిచయం అయిన కొంతసేపట్లోనే మంచి ఫ్రెండ్సు దొరికారు. నా ఆలోచనలకి దగ్గరగా సరిపోయారు...ఏదో తెలియని ఆకర్షణ నాకు..

ఇంతలో మా మోతీరాం గాడొచ్చి, కాస్త గూఢచర్యం చేసి, మా ఫ్రెండ్సుతో నేనొక అమ్మాయితో ఉన్నానని చెప్పాడు. ఇంక ఒకడి తరువాత ఒకడు మేముగ్గురం ఉన్న బెర్తు కి రావడం మొదలెట్టారు. ఎందుకైనా మంచిదని నేను ఇంక వెళ్తానని చెప్పి మా కోతి గుంపుని వెనక్కి తీసుకెళ్ళా.. ఇంక నాకు ఇంటరాగేషను మొదలు..ఎవరా అమ్మాయి?

నీకెలా తెలుసు? అసలు హిందీ వచ్చిన మోతీరాం గాడు చెయ్యలేనిది నువ్వెలా చేసావ్?...వాళ్ళకి కుతూహలం కంటే అసూయే ఎక్కువేమో?..నేనేదో చెప్పి ఆ పాటికి సర్దాను..

రాత్రి భోజనాలయ్యిన తరువాత, మా ఎదురుగా వుండే అమ్మాయిల గుంపులోని వాళ్ళు, మా పోటీ కోతి గుంపు కలిసి పాటలు మొదలెట్టారు...కర్ణ కఠోరంగా. ఈ యుగళగీతాలు వినలేక నేను రతన్, సమైరా వుండే బెర్తుకి వెళ్తే సమైరా ఒక్కతే పుస్తకం చదువుతూ కనిపించింది....నన్ను చూసి, రా కూర్చో అని తన పక్క సీటు చూపించింది. మా బెర్తు దగ్గర జరిగే గా(అజ్ఞా)న కచేరీ గురుంచి చెప్తే పగలబడి నవ్వింది...నేను చూస్తూ వుండిపోయా..నవ్వు కూడా అంత అందంగా నవ్వొచ్చని తెలీదు. తన ఎదురు సీటు ఇప్పుడు ఖాళీగానే వుందని, కావాలంటే ఈ రాత్రి అక్కడే పడుకోమని చెప్పింది...ఈ ఐడియా నచ్చింది నాకు...ఎందుకు నచ్చదు? చెప్పే వాళ్ళను బట్టి నచ్చుతుంది...ఇదే మా మోతీరాంగాడు చెప్తే? ఆ సీట్లో కాదు కదా, ఆ బోగీలోనే పడుకోను.. ఇంతలో రతన్ వచ్చాడు...నేను కూడా ఇక్కడకి వస్తానని రతన్ కి చెప్పింది సమైరా...సరే మంచిదని, హాయిగా ముగ్గురం మాట్లాడుకోవచ్చని చెప్పాడు. ఆ రోజు రాత్రి చాలా పొద్దుపోయే వరకు ముగ్గురం మాట్లాడుకున్నాం... ఏం చెయ్యాలనుకుంటున్నాం, ఎక్కడ సెటిల్ అవ్వాలని మా ప్లాన్..ఇలా...పడుకునే ముందు అనుకున్నా, ఈ ప్రయాణం అంతు లేకుండా ఇలానే సాగిపోతే బాగుండు కదా..అని.

తరువాత రోజు మధ్యాహ్నం కాన్పూర్ కి చేరాం. మేమందరం ట్యాక్సీలు మాట్లాడుకొని క్యాంపస్ చేరాం. మాకు హాస్టల్స్ ఇచ్చారు వుండడానికి. తరువాత రోజు పరీక్ష. అందులో పాసయిన వాళ్ళకి ఆ తరువాత ఇంటర్వ్యూలు. హాస్టల్ మెస్సులో భోజనం జైలు భోజనం కంటే అధ్వాన్నంగా వుంది. నేను, రతన్ పక్కనే ఉన్న ఒక రెస్టారెంటుకి వెళ్దామనుకున్నాం. సరే, సమైరా కూడా వస్తుందేమోనని లేడీస్ హాస్టల్ కి వెళ్ళి తనని కూడా మాతో పాటు తీసుకెళ్ళాం.

ఆ రోజంతా మేం ముగ్గురం తెగ తిరిగాం. క్యాంపస్ లోనే కాకుండా, బయట ఊర్లో కూడా..ఎంత బాగుండేదో. ఊరంతా తిరిగి, సాయంత్రం హాస్టలుకి వచ్చి మా మా రూముల్లో చేరుకున్నాము. తరువాత రోజు పరీక్ష. మధ్యాహ్నానికి రిజల్ట్ వస్తే, అందులో 14 మందిని ఇంటర్వ్యూకి పిలిచారు. అందులో మేము ముగ్గురమూ ఉన్నాం. మా కోతి మంద నుంచి నేను ఒక్కడినే. మా వాళ్ళు వాళ్ళ అదృష్టానికి ఆనంద పడ్డారు...ఎక్కడ సెలెక్ట్ అవుతారోనని. నాతో పాటు ఇంకొన్ని రోజులు ఉంటామన్నారు, ఫైనల్ సెలెక్షన్ చూద్దామని. అప్పటిదాకా ఎంజాయ్ చేస్తారట. ఇంటర్వ్యూలు నాలుగు రోజుల పాటు వుంచారు. మా ముగ్గురిదీ చివరి రోజు. టైము వుంది.

తరువాత రెండురోజులూ మా గుంపుతో తిరగడానికి టైము దొరకలా; ఎందుకంటే, మేం ముగ్గురం కలిసి మాట్లాడుకోవడం, తిరగడం, చదవడం. ఇలా సమయం కరిగిపోతోంది, నాకు అంతకు మించి.....ఎలా చెప్పాలి..ఆ..ప్రశాంతమైన ఆనందమేసింది. ఒకళ్ళు మనకు శత్రువులు ఎందుకు అవుతారో తెలియడం చాలా సులభం; మంచి స్నేహితులు ఎందుకు అవుతారో చెప్పడం చాలా కష్టం, ఎందుకు నచ్చుతారో చెప్పడం అసంభవం.

ఇంటర్వ్యూ ముందు రోజు సాయంత్రం దాని తాలూకు రూము, అవీ కనుక్కొని మళ్ళీ కలుద్దామని చెప్పి ఎవరి దారిన వారు వెళ్తుంటే, సమైరా నన్ను ఆగమంది. నా దగ్గరికి వచ్చి, సాయంత్రం బయటకి వెళ్దామంది. నేను సరేనని రతన్, నేను మళ్ళీ లేడీస్ హాస్టల్ కి వస్తామన్నా. లేదులే, మనిద్దరం వెళ్దామంది...ఎక్కడో చిన్న ఉద్వేగం...కానీ లేని పోని ఆలోచన్లు ఎందుకు? తను జస్ట్ ఫ్రెండు, అంతకంటే ముందుకు వెళ్ళకుండా ఆలోచన్లని కట్టి పడేశా. పైగా ఇంటర్వ్యూకి ప్రిపేర్ అవ్వాలి. ఉండేదే ఇంకో రెండు మూడు రోజులు...సరేనని తనకి చెప్పి హాస్టలు కి వచ్చా..

సాయంత్రం అయిదున్నరకి కలిసి, నడుస్తున్నాం క్యాంపస్ లో. వాతావరణం చాలా హాయిగా ఉంది. చుట్టుపక్కల మంచి పూల మొక్కలు, కూర్చోడానికి బెంచీలు వున్నాయి...ఎక్కడికి వెళ్తున్నామని అడిగా. ఎక్కడికీ లేదు, జస్ట్ ఊరికే మాట్లాడటానికి అంది. ఒక బెంచి దగ్గర కూర్చుని, చెయ్యి తట్టి సంజ్ఞ చేసింది కూర్చోమన్నట్టుగా... ఏదో మంత్ర మహిమలో ఉన్నవాడిలా వెళ్ళి కూర్చున్నా తన పక్కన. నాకెప్పుడు అలా అమ్మాయిల పక్కన అంత దగ్గరిగా కూర్చునే అలవాటు లేదు. నాకు కొంచెం బిడియం, ఏదో తెలియని బెదురు..

"ఈ ఇంటర్ వ్యూ అయిన తరువాత ఏంటి నీ ప్లాన్?" అనడిగింది.
"ఆ ఏముంది..సెలెక్ట్ అయితే హాస్టలు అవీ చూసుకోవాలి..లేదంటే తిరుగు ప్రయాణం."
మౌనం...
"ఇంకా రెండు రోజులే కదా వుంది..." తలొంచుకొని అంది.

"అ..అవును...నీ ప్లానేంటి?"
"నీ ప్లాన్ లాంటిదే.."
మళ్ళీ మౌనం...అసలు ఎందుకొచ్చాం ఇక్కడికి? ఇద్దరం మౌనంగా ఉండడానికా? రతన్ కూడా మాతో వున్నప్పుడు లేని బెదురు ఇప్పుడేంటి? నేనే ధైర్యం చేసి అడిగా..
"ఎక్కడికో వెళ్దామన్నావ్?"
తల పైకెత్తి నా వంక కొన్ని సెకన్లు చూస్తూ వుంది. మాట్లాడుతున్నప్పుడు అలా చూస్తే పర్లేదుగాని, ఏమీ మాట్లాడకుండా అలా చూస్తే....దాని మర్మమేమి?
"ఇక్కడికే...నిన్ను కలుద్దామని.." సూటిగా చూస్తూ జవాబిచ్చింది.
"ఎ..ఎందుకు?" నోరి జారి అడిగాను కానీ, వినే ధైర్యం నాలో వుందా? లేదా నిజంగానే వినాలని అనుకొని అడిగానా? లేదా రెండూనా?
"ఎందుకంటే,...ఎందుకో తెలీదు, కానీ నీతో మాట్లాడాలనిపించింది...నీతో ఉండాలనిపించింది. ఏం మాట్లాడవా?"
ఒళ్ళంతా కరెంటు పాకిన ఫీలింగు. కొంచెం నిలదొక్కుకుని అన్నా.
"అబ్బే, ఎందుకు మాట్లాడను? నాకు కూడా నీతో మాట్లాడాలనిపిస్తోంది. కానీ..."
"కాని?"
"అంటే, మరి..మళ్ళీ నిన్నడిగితే...ఎక్కడ.....అదే...అడగడం ఎలా అని..." నసుగుతున్నా..
నా చెయ్యి మీద మెత్తని తన చెయ్యి....ఇంత కంటే నా గుండె ఫాస్ట్ గా కొట్టుకుంటే బయటకొచ్చేస్తుందేమో?
"చెప్పు.." అంది మెల్లగా..
ఏం చెప్పాలి? ట్రైన్ లో మొదటి సారి చూసినప్పుడే తల తిప్పుకోలేకపోయాననా? లేదా తన దగ్గర కూర్చున్నందుకు ఎంత ఆనందం వేసిందనా, లేదా తన మాట ఎంత తియ్యగా వుందనా? లేదా ఇంకో రెండు రోజుల్లో అయిపోతుందని బాధగా వుందనా? చెప్పినా ఏంటి ఉపయోగమనా?
ఏదో చెప్పడానికి నోరు తెరిచి, తన వంక చూసి..
"ఏమీ లేదు.." అని తల దించుకున్నా
తను మళ్ళీ అడిగింది.
కొంచెం ధైర్యం తెచ్చుకున్నా. ఊపిరి పీల్చి..
"రెండు రోజుల్లో ఎవరి దారి వారిది..."
"కనీసం అప్పటిదాకా నైనా మాట్లాడుకోలేమా?"
నేను మౌనం..
"మనం మళ్ళీ కలవకపోవచ్చు, కాని వున్న ఈ కొద్ది సమయం, ఈ కొద్ది ఫీలింగ్స్ మనిద్దరివి. వాటిని ఇప్పుడు పంచుకొని, వెళ్ళే ముందు జాగ్రత్తగా దాచుదాం. సరేనా?"
తలూపాను.

★ ★ ★ ★ ★ ★ ★ ★ ★

సమైరా ని కలిసి వస్తుంటే హాస్టల్ రూము దగ్గర రతన్ కనిపించాడు..నా దగ్గరికి వచ్చి "అరె..ఎక్కడికెళ్ళావ్? నీతో కొంచెం మాట్లాడాలి, బయట గోల్ గప్ప (పానీ పూరి) తిందాం పద" అన్నాడు.
రెండు ప్లేట్లు ఆర్డరు చేసి నాతో అన్నాడు రతన్.
"నీకో విషయం చెప్పాలి, రేపు ఇంటర్ వ్యూ అయిన తరువాత చెబుదామనుకున్నా, మనిద్దరి మధ్యలోనే వుండాలి మరి..."
నేను సరేనన్నాను.
"రేపు ఇంటర్వ్యూ అయిన తరువాత మన ముగ్గురం కలుద్దామనుకున్నాం కదా... అది...మరి...నువ్వు...నీకేమైనా పనుంటే రేపు చూసుకుంటావా?" అని నసిగాడు నా వంక చూస్తూ...

అర్థం కాక చూశాను..
"అంటే.. నేను కొంచెం మాట్లాడాలి...............సమైరా తో.."
నిశబ్దం ఆవరించింది నాలో.....బయట కూడానా? ఏమీ వినపడట్లేదు..
"నీకు ఓకేనా?"
నాకు ఓకేనా? కొన్ని రోజుల్లో అయిపోతుంది అంతా...కాకపోతే ఇప్పుడు కొంచెం ముందే అయిపోతుంది...అసలు ఏంటి నా చివరి గమ్యం? నేను సౌత్, తను నార్త్. మళ్ళీ కలిసేది లేదు...దానికి ఇన్ని ఆలోచనలు దేనికి?
నా మౌనాన్ని తప్పుగా అర్థం చేసుకున్నాడేమో "సారి, ఇలా మొహమాటం లేకుండా అడిగినందుకు...నువ్వేమనుకోకు...నేను వేరే ప్లాన్ చేసుకుంటాలే" అన్నాడు
నేను తేరుకొని "నో ప్రాబ్లెం.. వేరే పని చూసుకుంటా..ఇంతకీ ఏంటి సంగతీ?"
నాకెందుకు???...అసలు నాకెందుకు?? ఏమంటాడో తెలుసు..అంటే వింటేగాని వాస్తవం బోధపడదా?
చిన్నగా నవ్వుతూ, "నువ్వు గమనించే ఉంటావ్..అయినా రేపు చెప్తాలే" అని నాకు థాంక్యూ చెప్పి ఇంకో ప్లేటు ఆర్డరు చేసాడు..

★ ★ ★ ★ ★ ★ ★ ★ ★

ఇంటర్వ్యూ లో నేను సెలెక్టు కాలేదు. వాళ్ళిద్దరూ సెలెక్టయ్యారు. నేను నా సామాన్లు సర్ది, తరువాత ట్రయిన్ కి మా గుంపు తో సహా రెడీ అయ్యాను. సమైరా నన్ను కలవడానికి వచ్చింది. రతన్ ఇంకా చెప్పలేదేమో, తను నాతో ఒంటరిగా మాట్లాడి, తన ఇంటి ఫోన్ నంబరు ఇచ్చింది (అప్పట్లో సెల్ ఫోన్లు లేవు), కాంటాక్టు లో వుందామని పదే పదే చెప్పి వెళ్ళింది. రతన్ నాతో పాటు స్టేషనుకి వచ్చాడు. నువ్వు మాట్లాడావా అనడిగా...ఇంకా లేదు, కొంచెం ఆలోచించి మాట్లాడతానన్నాడు...రతన్ నంబరు కూడా తీసుకొని ట్రయిను ఎక్కా..

వచ్చిన తరువాత మిగతా ఎంట్రన్సు పరీక్షల హడావిడిలో పడ్డాను...సమైరా కి ఫోన్ చేస్తే ఒకటి రెండు సార్లు మాత్రమే మాట్లాడే అవకాశం వచ్చింది.. రతన్ గురించి అడిగితే కాంటాక్టు లో ఉన్నాడని చెప్పింది....రతన్ ని అడిగాను మళ్ళీ ఫోన్లో, తనకి చెప్పావా అని...చెప్పానన్నాడు, తనేమీ మాట్లాడలేదంట...ఏమీ చెప్పలేదంటా... ఇంకా వెయిటింగు..

అంతా చెప్పి మా ఆవిడతోనన్నా "ఈ లోపల మన యూనివర్సిటీ లో సీటొచ్చింది, తరువాత నువ్వు కలిసావ్, తరువాత మన స్టోరీ, తరువాత పెళ్ళి, తరువాత.."
"ఆ...ఆ..చాలు..అర్థం అయ్యింది...ఇప్పుడు మళ్ళీ రతన్ ని కలుస్తున్నారుగా వచ్చే శనివారం...అంతా ఇప్పుడు హాయిగా నవ్వుకోవచ్చు ఆ రోజులు గుర్తుతెచ్చుకొని".
నేను అవునని చెప్పాను. ఇంతలో మా పిల్లలు ఆకలనేసరికి మా ఆవిడ లేచి వెళ్ళింది.

శనివారం మిశ్రా గారింటికి వెళ్ళాము...ఆయనకేదో ఇంకో ఊళ్ళో పెద్ద ఉద్యోగం వచ్చిందంట...అందుకే తెలిసిన వాళ్ళతో పార్టీ...షరా మామూలుగానే మగవాళ్ళంతా ఒక చోట, ఆడవాళ్ళంతా ఇంకో చోట కూర్చుని మాట్లాడుకుంటున్నారు...రతన్ ఇంకా రాలేదు, ఇప్పుడసలు గుర్తు పడతానో లేదో..

కాలింగ్ బెల్ మోగితే మిశ్రా గారు వెళ్ళి ఎవర్నో లోపలికి ఆహ్వానించారు....లోపల మా దగ్గరికి తీసుకొచ్చారు.. రతన్! జుట్టు తగ్గి, కొంచెం ఒళ్ళు చేశాడు...మిశ్రా గారు పరిచయం చేస్తున్నారు..నన్ను చూడగానే సంభ్రమాశ్చర్యాలు అతని మొహం లో..ఇద్దరం గట్టిగా కౌగిలించుకొని విశేషాలడిగాము...నేనింకా అలానే వున్నానన్నాడు...ఇంతలో నాతో అక్కడే వుండమని లోపల కెళ్ళాడు...తనతో పాటు తన వైఫ్ ని తీసుకొచ్చాడు....

నేను గట్టిగా నవ్వాను...విరగబడి నవ్వాను....ఎందుకంటే ముగ్గురం మళ్ళీ కలిసాం...

# Our Proud Sponsors

UNiFY
Solutions Inc.

- Application Development
- Integrated Services Offerings
- ERP & CRM Practice
- Infrastructure & DBA Services
- Unify AppWorld

**Unify Solutions, Inc.**
4 West Rolling Crossroads, Suite #9
Catonsville, MD 21228
Phone: 410-455-5152 | Fax: 410-455-5153
www.unifysolutions.com

SNEHA INDIAN CUISINE

6600 Baltimore National
Pike, Catonsville, MD 21228
**Phone:** (443) 251-2187
info@SnehaIndianCuisine.com
http://www.snehaindiancuisine.com

# లేటు వయసు ప్రేమ



- రాజశేఖర్ చెరుకూరి

"ఒరేయ్ సందీప్... ఎక్కడున్నావ్ ?" సౌండ్ పొల్యూషన్ కి బ్రాండ్ అంబాసిడర్ లాగా పొద్దున్నే ఏదో మునిగిపోయినట్టు కేకలు పెడుతున్న తండ్రిని "ఏమయ్యింది నాన్న" అన్నాడు సందీప్ బయటికి వెళ్ళబోయే వాడల్లా ఆగి.

"వెంటనే నువ్వు మీ ఫ్రెండ్స్ వి ఒక యాభై ఫోన్ నంబర్లు ఇవ్వు" అన్నాడు సుబ్బారావ్.

యాభై "ఏమిటి" కావాలి? తనకి సరిగ్గా వినపడిందో లేదో అనుకుంటూ మళ్ళీ అడిగాడు సందీప్.

యాభై ఫోన్ నంబర్లు... మీ ఫ్రెండ్స్ వి... మళ్ళీ చెప్పాడు సుబ్బారావ్.

అయితే తనకి మొదట వినపడింది కరెక్టే అన్న మాట. దేనికి నాన్నా మన ఇంట్లో ఏమన్నా పార్టీ ఉందా? అర్ధం కాక అడిగాడు.

పార్టీనా.. అదొక్కటే తక్కువ.. ఇదిగో చూడు అంటూ ఫోన్లో వాట్సాప్ మెసేజీ చూపించాడు.

అది చదవగానే నవ్వాలో ఏడవాలో అర్ధం కాలేదు సందీప్ కి.

"ఈ దేవుడి ఫోటో ని మీరు చూసిన వెంటనే గంట లోపల వంద మందికి ఫార్వార్డ్ చెయ్యకపోతే.. మీకు ఖర్చులు పెరిగి ఆదాయం తగ్గిపోతుంది" అని ఉంది ఆ మెసేజి లో.

నాన్నా... ఇలాంటివన్నీ పని లేని పనికి మాలిని వాళ్ళు చేస్తూ ఉంటారు. ఇలా ఫార్వార్డ్ చేసే వాళ్ళని చూసి నవ్వుకుంటూ ఉంటారు. మీరు ఇవన్నీ నమ్మకండి. నాకు ఇదే మెసేజి ఎన్నో సార్లు వచ్చింది. నేను పట్టించుకోలేదు. అయినా మనకి ఏమన్నా అయ్యిందా? ఇంకో సారి ఇలా చేస్తే మీ ఫోన్ లో వాట్సాప్ డిలీట్ చేస్తా అని బెదిరించబోయాడు తండ్రిని.

ఓరి వెర్రి వెధవాయ్... మొన్న మీ అమ్మ బాత్రూంలో కాలు జారి పడింది. హాస్పిటల్ కి ఎంత ఖర్చు అయ్యింది? నీకు మొన్న ఉద్యోగం వచ్చినట్లే వచ్చి పోయింది. రెండేళ్ళ నుండి ఏవో షార్ట్ ఫిలింస్ చేస్తా అని డబ్బు తగలేస్తున్నావ్. ఇవి చాలవట్రా... ఇంతకన్నా పెద్దవి జరిగితే తప్ప నీకు పట్టవా ఏంటి?

ఇంక ఊరుకునే లాగా లేడు నాన్న. ఇక ముందు ఏది జరిగినా దీనికే ముడి పెట్టేలా ఉన్నాడు. వెంటనే ఏదో ఒకటి చెయ్యాలి అని ఆలోచించి తన ఇంజినీరింగ్ ఫ్రెండ్స్ గ్రూప్ లో ఒక మెసేజీ పెట్టాడు. ఈ గ్రూప్ లో మా నాన్న ని యాడ్ చేస్తున్నాను. ఒక్క 5 మినిట్స్ తర్వాత డిలీట్ చేస్తాను అని. వాళ్ళ దగ్గరి నుండి రెప్లై వచ్చే లోగా తండ్రి నంబర్ అందులో యాడ్ చేశాడు.

నాన్నా... మా గ్రూపు లో నిన్ను యాడ్ చేశాను. అందులో వందకి పైగా మెంబర్లు ఉన్నారు. వెంటనే ఆ గ్రూపుకి నీ మెసేజి ఫార్వార్డ్ చెయ్యండి.

"హమ్మయ్య మంచి పని చేశావ్ రా" అని ఆ మెసేజి ఫార్వార్డ్ చేసే లోగా అందులో ఏదో ఇంకొక మెసేజి వచ్చింది.

ఏమిటా అని చదవబోయాడు సుబ్బారావ్. ఇంతలోనే అది తన ఫోన్ ద్వారా చదివి అది ఒక అడల్ట్ జోక్ అని తెలుసుకుని కంగారు పడ్డాడు సందీప్.

నాన్న మీరు అది చదవకండి, అది మంచి జోక్ కాదు.. అని తండ్రి చదివే లోగా ఆయన ఫోన్ లోంచి అది డిలీట్ చేయబోయాడు సందీప్.

నీ మొహం లేరా.. అది శకుంతల జోక్ యే గా.. పోయిన వారమే పంపాడు మా ఆఫీసులో పని చేసే జోగినాథం.

సందీప్ బిత్తరపోయి చూసే లోపు కొడుకు వాట్సాప్ గ్రూప్ లో తాను అనుకున్న దేవుడి ఫొటో షేర్ చేశాడు సుబ్బారావ్.

ఆ వెంటనే తేరుకున్న సందీప్ తండ్రిని ఆ గ్రూప్ నుంచి డిలీట్ చేసి, వాళ్ళ ఫ్రెండ్స్ కి "ప్లీజ్ ఇగ్నోర్ దిస్" అని మెసేజి పెట్టాడు.

ఇంకా అక్కడే ఉంటే ఏమి అడుగుతాడో అని మెల్లగా జారుకున్నాడు సందీప్.

* * *     * * *     * * *

రెండు వారాలు గడిచాయి. నాన్నారి వాట్సాప్ పైత్యానికి సందీప్ కి దిమ్మ తిరుగుతోంది. వాళ్ళ ఆఫీసులో అందరూ స్మార్ట్ ఫోన్లు కొంటున్నారు అని నాన్న అనగానే ఆయనకి కూడా ఏదన్నా వార్తలో, భక్తి వీడియోలో చూస్తాడని చెప్పి దగ్గరుండి స్మార్ట్ ఫోన్ కొనిపించాడు. అందులో వాళ్ళ ఆఫీసు కొలీగ్స్ పుణ్యమా అని వాట్సాప్, ఫేస్ బుక్ కూడా ఇన్స్టాల్ చేసుకున్నాడు. గవర్నమెంటు ఉద్యోగం నుండి రెటైర్ అయ్యే వయసులో ఈ పిచ్చి ఎక్కడికి తీసుకెళ్తుందో...అని అనుకున్నాడు.

సందీప్ ఒక రోజు ఇంటికి వచ్చేసరికి ఇల్లంతా కోలాహలంగా ఉంది. ఏం జరిగిందో అని ఆదుర్దాగా ఇంట్లోకి వెళ్ళబోయాడు. నాన్న స్నేహితులు కొంత మంది బయట వసారాలో కనిపించారు. అమ్మో ఏదో అయ్యింది అనుకుంటూ ఇంట్లోకి వెళ్ళగానే నాన్న చిద్విలాసంగా ముస్తాబై ఏదో రాజకీయనాయకుడి లెవెల్లో ఫోజు పెట్టి సోఫాలో దర్జాగా ఉన్నాడు. అమ్మ కాఫీ ట్రే పట్టుకుని ఆనందంగా సర్వ్ చేస్తుంది.

"అమ్మయ్య నాన్నకేం కాలేదు" అని అనుకుని ఊపిరి పీల్చుకునే లోగా పక్కనే ఉన్న సెటప్ చూసి ఆశ్చర్యపోయాడు. హాల్లో నాలుగైదు టీవీ చానళ్ళ నుండి మీడియా వారు నాన్న చుట్టూ మైకులతో మూగారు ఏదో ఇంటర్వ్యూ తీసుకుంటున్నట్టు.

సందీప్ ని చూడగానే ఒక రిపోర్టర్ అడిగాడు. "సార్, మీరు ఎలా ఫీలవుతున్నారు" అని. అసలే ఏం జరుగుతుందో అర్థం కాక ఛస్తున్న సందీప్ ఆ ప్రశ్నకి బిక్కమొహం వేశాడు.

అంతలో సుబ్బారావ్ అందుకుని "మా వాడికి ఇంకా ఆ విషయం తెలియదండి" అన్నాడు.

వాళ్ళు అడిగిన ప్రశ్న మరియు తండ్రి చిద్విలాసం చూసి ఏదో కొంప ముంచే పని చేశాడనిపించింది సందీప్ కి.

“ఇంతకీ ఏం విషయం నాన్నా?” అన్నాడు సందీప్ ఆగలేక.

"నాకు మిలియన్ డాలర్ల లాటరీ వచ్చింది రా" కాలర్ ఎగరేస్తూ చెప్పాడు సుబ్బారావ్. అవునా.. నీకా.. నమ్మశక్యంగా అనిపించక, ఏం మాట్లాడాలో తెలియక వసంత కోకిల సినిమాలో కమల్ హాసన్ ఎక్స్ప్రెషన్ ఒకటి పెట్టి అంతలోకే అది ఈ మీడియా వాళ్ళు టీవీలో ఎక్కడ ప్రసారం చేస్తారో అని భయపడి "నాన్నా ఒక సారి లోపలికి వస్తావా" అన్నాడు సందీప్.

"జస్ట్ ఎ మినిట్" అని ఇంగిలి పీసులో వారికి డాబుగా సమాధానం చెప్పి లోపలికి వచ్చాడు సుబ్బారావ్.

"ఏంట్రా నీ హడావిడి.." లోపలికి వస్తూ అన్నాడు సుబ్బారావ్.

"నాది హడావిడా...మరి నీది" ఇంకా ఏదో అనబోయి తమాయించుకుని "నాన్నా...నీకు లాటరీ కొనే అలవాటే లేదు కదా... ఇంతకీ నీకు ఏమి లాటరీ వచ్చింది? " అని అడిగాడు.

"ఇదిగో చూడు.." అని గర్వంగా మొబైల్ లో ఒక ఈ-మెయిల్ చూపించాడు. ఆ ఈ-మెయిల్ చూడగానే అర్థం అయ్యింది సందీప్ కి అది ఉత్త ఫేక్ అని.

“నాన్న... ఇది వచ్చినప్పుడు ముందే నాకు చెప్పవచ్చు కదా. అసలు ఇది నిజమైన ఈ-మెయిల్ అని నీకు ఎవరు చెప్పారు? ముందు వెనకా చూసుకోకుండా ఇలా అందరికీ చెప్పడమేనా?”

“అదేంట్రా మొబైల్ లో ఫేస్ బుక్ చూస్తుంటే ఒక చక్రం వచ్చింది. అది తిప్పితే నేను లక్కీ యూజర్ అని చెప్పి మిలియన్ డాలర్లు విన్ అయ్యాను అని చెప్పింది. అసలు కోటి మంది ఆడితే ఒక్కళ్ళకే వస్తుంది అని చెప్పింది. నిజం కాదా? మరి నిజం కాకపోతే నా బాంక్ డీటెయిల్స్, ఈ-మెయిల్, ఫోన్ నంబర్ ఎందుకు తీసుకుంది? ఒక వారం రోజుల్లో నా బాంక్ లో మిలియన్ డాలర్లు అంటే దాదాపు ఏడు కోట్ల రూపాయలు వచ్చి పడతాయని అంత నమ్మకం గా చెప్పి ఈ-మెయిల్ కూడా పంపారు. స్పీడ్ పోస్ట్ లో అమెరికా నుండి పంపడానికి ఇరవై ఐదు వేలు కూడా కట్టమంటే నా కార్డు నంబరు కూడా ఇచ్చాను” ఏదో గవర్నమెంటు ఆఫీసులో డబ్బు కట్టినంత భరోసాగా ఆవేశపడుతూ చెప్పాడు సుబ్బారావ్.

అంతా విని ఏం మాట్లాడాలో అర్థం కాలేదు సందీప్ కి. వెంటనే తండ్రి బాంక్ అకౌంట్ లోకి లాగిన్ అయ్యి చూశాడు. అప్పటికే అందులో నుండి పాతిక వేలు లాగేసినట్లు కనపడుతుంది. ఇంకా విత్ డ్రా చెయ్యడానికి ప్రయత్నించి ఉంటారు. కానీ అందులో అంతే ఉండటం వల్ల కుదిరి ఉండదు లక్కీగా. “నాన్నా.. ముందు మీరు వెంటనే మీడియా వాళ్ళని వెళ్ళమని చెప్పండి” అన్నాడు కోపంగా.

అదేంట్రా ఇంత ఉన్నపళంగా వెళ్ళమంటే ఎలా? అసలే నా ఇంటర్వ్యూ తీసుకుందామని వచ్చారు అని ఇంకా ఏదో చెప్పబోయాడు. అందరి ముందు పరువు పోకూడదు అని సందీప్ వాళ్ళ దగ్గరికి వెళ్ళి, ఈ లాటరీ వచ్చినట్టు అప్పుడే అందరికీ చెప్పకూడదు అని లాటరీ వాళ్ళ తరఫు నుండి కండిషన్ ఉంది. కొద్ది రోజుల్లో మీడియా ద్వారా ఆ వివరాలు అన్నీ ఆ సంస్థ ప్రకటిస్తుంది. కాబట్టి దయచేసి అప్పుడు మీ అందరినీ మళ్ళీ పిలిచి డీటెయిల్స్ ఇస్తాము. అప్పటి దాకా సెలవివ్వండి అని వాళ్ళకి చెప్పి పంపే సరికి తల ప్రాణం తోకకి వచ్చింది సందీప్ కి.

తండ్రి ఫ్రెండ్స్ కి మాత్రం నిజం చెప్పి వాళ్ళని ఇలాంటి మాయలో పడొద్దని చెప్పి పంపేశాడు సందీప్.

"నేను ముందే అనుకున్నా.. ఇలాంటిదేదో జరిగి ఉంటుందని !! లేకపోతే సుబ్బారావు గాడికి లాటరీ తగలడమేమిటీ " దూరంగా తండ్రి స్నేహితుల్లో ఎవరో అనడం వినపడి వాళ్ళ దృష్టిలో ఆయన చులకనవ్వడం బాధనిపించింది సందీప్ కి.

“నాన్న.. ఇంకో సారి నాకు తెలియకుండా ఎవ్వరికీ ఎటువంటి పర్సనల్ వివరాలు ఇవ్వొద్దు” అని తండ్రికి గట్టిగా చెప్పి ఆలోచిస్తూ బెడ్రూం లోకి వెళ్ళిపోయాడు.

★★★ ★★★ ★★★

"హలో చెప్పరా..." కొడుకు ఫోన్ చేస్తే మాట్లాడుతూ అన్నాడు సుబ్బారావ్.

"నాన్న, నీకు వాట్సాప్‌లో ఒక వీడియో లింకు పంపాను .. అది చూశాక నాకు మళ్ళీ ఫోన్ చెయ్యి" అని పెట్టేశాడు.

ఇంతకీ వీడు ఏమి పంపాడా అని చూశాడు సుబ్బారావ్. ఏదో షార్ట్ ఫిలిం లాగా ఉంది. ఏమిటా ఇందులో అంత స్పెషల్ అనుకుంటూ చూడసాగాడు. రెండు నిమిషాలు చూడగానే అర్థం అయ్యింది సుబ్బారావ్ కి. అది అచ్చం తన గురించే తీసిన వీడియో అని. తాను వాట్సాప్‌లో వంద మందికి దేవుడి ఫొటోలు షేర్ చెయ్యడం గురించి, లాటరీ విషయం లో మోసపోవడం గురించి, తెలిసిన వాళ్ళు ఎక్కడో వేరే దేశం ఎయిర్ పోర్ట్‌లో పర్సు, డబ్బులు అన్ని పోగొట్టుకుని సహాయం కోసం ఎదురు చూస్తున్నారు కాబట్టి దయచేసి ఈ బాంకు అకౌంట్ కి డబ్బులు పంపమనే లాంటి మోసాల గురించి, సోషల్ మీడియాలో ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఉంది ఆ వీడియోలో. అంతా అయిపొయ్యాక డైరెక్టర్ పేరు సందీప్ దేవభక్తుని అని తన కొడుకు పేరే పడింది.

వీడియో చూడటం అయిపోగానే కొడుకుకి ఫోన్ చేసి "ఏరా నా గురించి అందరికీ చెప్పాలా? నా పరువు తీస్తున్నావే" అని అన్నాడు.

"లేదు నాన్న. ఇది నీ గురించి అని నేను ఎవరికీ చెప్పలేదు. చదువుకుని ఉద్యోగం చేస్తున్న నీ లాంటి వారే మోసపోతున్నారంటే ఇంకా ఎందరికో ఈ విషయం లో అవగాహన అవసరం అని, వారికి ఉపయోగం గా ఉంటుందని చేశాను" అన్నాడు సందీప్.

దీని గురించి ఎంత డబ్బులు తగలేశావ్? అయినా ఇలాంటి వీడియోలు ఎవరు చూస్తార్రా? అని అనుమానంగా అడిగాడు సుబ్బారావ్. నువ్వు ఆ మాట అంటావని నాకు తెలుసు నాన్నా. అందుకే ఈ వీడియో పోస్ట్ అయి వారం రోజులయినా నీకు చెప్పలేదు. ఇప్పటికే ఈ వీడియోకి ఒక మిలియన్ వ్యూస్ వచ్చాయి. మేము పెట్టిన పెట్టుబడి ఎప్పుడో వచ్చేసింది. దాని కంటే ఈ వీడియో కి పెట్టిన కామెంట్స్ చూస్తే ఇంకా ఆనందం కలుగుతుంది. ఎంతో మంది తమ తల్లిదండ్రులకు ఇది చూపించామని, వాళ్ళు కూడా దీని నుంచి చాలా తెలుసుకున్నారని, చాలా మంచి వీడియో చేశారని, భవిష్యత్తులో ఇంకా మంచివి చెయ్యమని శుభాకాంక్షలు చెప్పారు.. అన్నాడు సందీప్.

అవునా.. చాలా సంతోషం రా. నేను ఆ రోజు వాట్సాప్‌లో వంద మందికి ఫొటో షేర్ చేసినప్పుడే అనుకున్నా రా మనకి లాభం అయ్యే పని ఏదో జరుగుతుందని... నువ్వు చెబితే విన్నావా ఆ రోజు అన్నాడు సుబ్బారావ్.

"హలో...హలో".. తన మాటలకు కొడుకు అవాక్కయి అతని చెవులు పని చేయడం మానేశాయని తెలియక ఇంకా ఫోన్ లో అరుస్తున్నాడు సుబ్బరావ్ !!

# సామి శంకరా !



- సుపాణి

తరుణము సంభవించెనిక, ధారణజేయగ నీదు స్తోత్రముల్!
కరుణగజూడు చాలునిక, కన్నులనింపితి నీదురూపమే!
సరగున నీవు రావలయు, సాహసమైనది కాదుగా శివా!!
మెరుగులుదిద్దు కుందునిక, మేదినిపైనను  సామిశంకరా!

స్నేహముగోరువారలకు, సేతువుగానగు నీదు నామమే!
మోహములేనిభక్తులను, మోజుగనీదరి జేర్చుకొందువే!
మాయని భక్తి తత్పరతె, మాన్యత గానగు వెల్గులీనుచున్!
లోహపు ముద్ద జూచియిట, లోభిగమారుటదేల? శంకరా!!

కనులకు నీదురూపమిట, గాంచుటపుణ్యముగా దాంతురా!
వీనులకంతమేర, వినుచుండుటె మేలగు నీదు స్తోత్రముల్!
మనసునె నిల్పుచుంట్గద, మన్ననగానినె మహాదేవుడా!
పనుపుననిల్పుజాలునయ, పాపవినాశక! సామి శంకరా!

మురికిగ మారు మానసము, మూర్ఖపు బాటనె యెంచుకున్నచో!
పరిపరి జెప్పనేమిటికి? పాపపు కూపము గాదె నాతడే!
సిరియొకటున్నజాలుగద! శీర్షముపైనది యెక్కితొక్కగా!
మురిపెము తోడ జూడుమిక, ముందుగ వారినె సామి శంకరా!

హాయిగనుండు మానసము, హల్లుగనిన్ని ట బల్కకున్నచో!
ప్రేయసివోలె, బల్కునది, ప్రేంఖణమొప్పగ, నొప్పిబెట్టకన్!
మాయని భక్తి తత్పరతె, మాన్యత గానగు వెల్గులీనుచున్!
రోయగజేయనేమిటికి? రోజుకు రోజుకు, సామి శంకరా!

# SAT ACT PREP
## Score Guarantee Program

Y2 Academy · Action Achievement Advancement · 1995

New SAT — At least 270pt. Increase or Minimum 1500pt. (1600 Perfect)

ACT — At least 6pt. Increase or Minimum 33pt. (36 Perfect)

### Y2 Academy Ellicott City Perfect Scores
- Mae Abdullah (Atholton High)
  Perfect Score in SAT English 800
- Mayur Krishna (Centennial High)
  Perfect Score in SAT Math 800
- Michelle Munn (Long Reach High)
  Perfect Score in ACT English 36

### 2017 Fall Semester
SAT Course : October 21, 2017 - March 8, 2017
ACT Course : October 21, 2017 - April 13, 2018

### 2017 Winter Semester
SAT Course : December 23, 2017 - March 8, 2017
ACT Course : December23, 2017 - April 13, 2018

### Y2 Academy Students 1500 (and above) in SAT
Mae Abdullah (Atholton High)
Mayur Krishna (Centennial High)
Chae Rin (Atholton High)
Chaitanya Murali (Centennial High)

### Y2 Students 1450 (and above) in SAT
Kiran Yarlagadda (Centennial High)
Soomin Cho (Atholton High)
Balaji Kodali (Centennial High)
Justin (Marriotts Ridge)

8659 Baltimore National Pike, Ellicott City, MD 21043 ellicottcity@y2academy.com | 443.574.5249 | www.y2academy.com



Primatech Solutions Inc
Success Comes with Connectivity

**Primatech Solutions Inc.**

6152 Golden Bell Way, Columbia MD 21045
Phone: (516) 850 8949
www.primatechna.com
Contact: anitha@primatechna.com



CVATax
Comilang & Varghese Associate

301-910-6876

**CVATax**

Comilang & Varghese Associates
Tax Preparation
*Federal & State Returns*
www.cvatax.com



CURIE LEARNING
*learning with the leader ...*

www.curielearning.com

- Pre-K , Kindergarten and Grade-1 Enrichment Program
- Grades 2-12 Enrichment Program
- Grades 2-12 Advanced Program
- PSAT / SAT / ACT / CO-GAT Courses
- English Writing Program

3240 Corporate Ct C,
**Ellicott City**, MD 21042
Phone : (443) 325-5298

13202 Executive Park Terrace,
**Germantown**, MD 20874
Phone : (443) 325-5298



yuva DANCE ACADEMY

- ✓ Bollywood Fusion
- ✓ Kathak Classical
- ✓ Bollywood Zumba
- ✓ Garba

**YUVA Dance Academy**

3240 Corporate Ct Suite E, Ellicott City, MD 21042
Phone: 410 236 4567 | 571 499 8645
http://www.yuvadanceacademy.com

# Our Proud Sponsors

**Greater**
Montessori School

8866 Columbia 100 Pkwy, Columbia, MD 21045
**Phone:** (443) 741-2337
**Email:** info@greatermontessori.com
http://greatermontessori.com/

KC
ACCOUNTING & TAX SERVICES

Madhavilatha Chintalapati
Certified Public Accountant
Madhavi@kcaccountingtax.com
(410) 988-7408

K C Accounting & Tax Services

7109 Samuels Lane
Elkridge, MD 21075
Fax: (410) 558-6393

RELIS LLC
INFORMATION MANAGEMENT

- ✓ IT Staffing
- ✓ Software Development
- ✓ Application Maintenance
- ✓ QA Testing
- ✓ Software Re-Engineering
- ✓ IT Training

**RELIS LLC Information Management**
301 Maple Ave West, Suite 220, Vienna, VA 22180
Phone: 703-635-7779 | Fax: 240-482-8345
Email: contact@relis-llc.com

# నా ఉబర్ అనుభవాలు

(మొదటి భాగం)



- బిందు తాడివాక



అప్పట్లో ఆ పని చేసినందుకు ఇప్పుడు నేను బాధ పడుతున్నానా? లేదు, గర్వపడుతున్నాను. ఎంత క్లిష్టమైన పరిస్థితులున్నా, వాటి ప్రభావం నా బిడ్డ పై ఏ మాత్రం పడనీయకుండా, ప్రతి రోజూ వాడిని యువరాజులా పెంచాలనే కోరిక ఆ రోజు నా చేత ఆ పని చేయించింది.

ఎన్నో సంవత్సరాలు నన్ను నేను కోల్పోయి, నేనంటూ లేకుండా అయి, చివరకు నా బిడ్డ కోసం మనుగడ సాగించక తప్పని పరిస్థితుల్లో, నా భర్త నుంచి విడిపోవాల్సి వచ్చింది. కోర్టు ఇప్పించే Emergency Family Maintenance ఇంటి ఖర్చులకి సరిపోదు. ఒకప్పుడు నేను సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసి ఉండినా, ఇప్పుడు మళ్లీ చేయాలంటే చదువుకోక తప్పదు. ఆ లోపు ఇల్లు గడవాలంటే Part-time ఉద్యోగమొక్కటే దిక్కు. ఒకప్పుడు అన్నింట్లో ముందుండి, ఇప్పుడు ఆత్మవిశ్వాస లేమి తో బాధపడుతున్న నాకు ఇంటర్వ్యూ ఏ మాత్రం అవసరం లేకుండా, ఒకరితో మాట పడే పని లేకుండా, వెంటనే మొదలుపెట్టుకోగలిగే ఉద్యోగం ఒకటే ఒకటి కనిపించింది, అది Uber Driver.

నా కష్టకాలంలో నాకు సహాయంగా ఉండడానికి వచ్చిన నా తల్లిదండ్రులకు నేను ఉబర్ డ్రైవ్ చేయాలనుకోవడం ఏ మాత్రం నచ్చలేదు. కానీ అవన్నీ పట్టించుకునే పరిస్థితి నాకు లేదు. నాకున్న ఆలోచన ఒక్కటే. నేనీ కష్టం నుంచి గట్టెక్కాలి. నా బిడ్డ పట్ల నాకున్న ప్రతి బాధ్యతనీ నేను నెరవేర్చాలి. పోరాడి ఓడినా ఫర్లేదు, కానీ పోరాటం ఆపకూడదు, గుండెల్లో ఊపిరి ఉన్నంతవరకూ.

ఆ రోజు July 4th, 2016. బాబు చాలా ఉత్సాహంగా ఉన్నాడు, సాయంత్రం Fireworks చూసేందుకు. నేను కూడా చాలా ఉత్సాహంగా ఉన్నాను, Uber drive చేసేందుకు అన్నీ సిద్ధం చేసుకున్నాను మరి. "చిన్న పనుంది." అమ్మకు చెప్పేసి బయలుదేరాను. "నేను చేయగలనా?" ఎక్కడో కొద్దిగా అనుమానం. "చేసి చూస్తే తెలిసిపోతుంది గా!", అనుకుంటూ, నా cell phone లోని Uber App లో online లోకి వెళ్లాను.

మొట్టమొదటి Trip Request మా ఇంటి దగ్గర్లోని Charleston Place Apartments నుంచి వచ్చింది. వెళ్లి చూస్తే ఒక తమిళ తంబి. దగ్గర్లోని Driving School కి వెళ్లాలిట. పలకరింపులయ్యాక, చెప్పాడు, తనకింత వరకూ తారసపడిన Uber డ్రైవర్లలో భారతీయులెవరూ లేరట. నేనే మొదటి వ్యక్తి నట! అది కూడా స్త్రీని!

"How long are you working for Uber?" ఉత్సుకతతో అడిగాడు.

నేను నవ్వాను. అసలు విషయం తెలిస్తే ఎలా రియాక్ట్ అవుతాడోనని.

"Do you want me to tell you the truth?" అడిగాను.

నా ముందున్న అద్దంలోంచి, వెనక సీట్లో కూర్చున్న అతని ముఖం నాకు కనిపిస్తోంది.

"Yes", నిజాయితీగా తలూపాడు.

నేను నవ్వుతూనే చెప్పాను, "Today is my first day. This is my first trip!"

"Is it?!" ఆయన ముఖం వెలిగిపోయింది.

ఆయన వెలుగు చూసి, నా ఆనందం రెట్టింపయ్యింది.

ఆయనతో కబుర్లు చెపుతూ చెపుతూ, దారి తప్పి, U-turn తిప్పి, చివరికి ఎలాగైతేనేం, Driving School దగ్గర దించాను.

“Thank you for being my first customer!” కృతజ్ఞతతో చెప్పాను.

ఆయన ముఖం మళ్లీ వెలిగింది.

Trip ముగించుకుని ఇంటికి వెళ్లే సరికి, అమ్మ సోఫాలో పడుకుని ఉంది.

"అమ్మా! నా మొదటి సంపాదన ఎంతో తెలుసా?!" ఆనందంగా అడిగాను. అమ్మ అయోమయంగా చూసింది.

"అయిదు డాలర్లు! Uber Drive చేసాను!"

అమ్మ నన్ను తప్పు చేసిన వాళ్లని చూసినట్లుగా చూసింది. మౌనంగా అటు తిరిగి పడుకుంది.

ఆ మౌనంలోని బాధను నేను అర్థం చేసుకోగలను. చిన్నప్పటి నుంచి ప్రతి తరగతిలోనూ ఫస్ట్ ర్యాంకులు తెచ్చుకుని, Computer Science లో Master’s Degree పొందిన కూతురు, ఇప్పుడు Taxi డ్రైవ్ చేయాల్సి వచ్చిందని, ఒక కన్నతల్లి పడుతున్న ఆవేదన అది.


కానీ, పాతాళమంత లోతుకి దిగజారిపోయిన నా ఆత్మవిశ్వాసం, ఆకాశమంత ఎత్తుకి ఎదగడానికి, ఇది మొదటి మెట్టని, నా ఆనందం నాకు చెప్పకనే చెపుతోంది. చాలా కాలం తర్వాత నేను సంపాదించిన ఆ మొత్తం విలువ, అయిదు డాలర్లు కాదు. మరో జీవితం ఉందనే ఆశ. అది నేను మొదలుపెట్టగలననే నమ్మకం. నేను నాకు, నా బిడ్డకి నిర్మించుకోవాలనుకునే సరి కొత్త జీవితానికి అది పునాది.

"మమ్మా, let’s go to Fireworks!" బాబు ఎగురుకుంటూ వచ్చాడు. "Yes నాన్నా, let’s go watch Fireworks!" ఆనందంతో బాబుని దగ్గరకు తీసుకున్నాను..

టీవీలో కేటీ పెర్రీ పాట వస్తోంది, "Baby you’re a Firework! Come on show them what you’re worth.." నేను చేయాలనుకున్న పని, ఎవరి ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా, ఎటువంటి సామాజిక నియమాలకూ లొంగకుండా, ఎవరేమనుకుంటారన్నది పట్టించుకోకుండా, నేను ఈ రోజే చేయడం మొదలు పెట్టాను.. అమెరికాకు స్వాతంత్ర్యం వచ్చిన రోజే నాకు కూడా స్వాతంత్ర్యం వచ్చినట్లనిపించింది.

(తరువాయి భాగం వచ్చే సంచికలో)

# తైలవర్ణ చిత్రాలు



రాఖీలు



## సూర్యాస్తమ సమయాన సముద్ర తీరంలో పక్షులు

ఈ చిత్రాలను చూడగానే జీవం ఉట్టిపడుతున్నాయి కదూ..ఇవి ఇంటర్నెట్ లో నుండి డౌన్‌లోడ్ చేసినవి కాదు సుమా...ఇవి స్వయానా మన TAM సభ్యురాలు వైద్య వరద గారు తన స్వహస్తాలతో గీచిన (జీవం పోసిన) చిత్రాలు. వీరు రవి కొప్పరపు గారి సతీమణి. ఇంకెందుకు ఆలశ్యం...ఈ కళాకారిణి ప్రతిభకు జేజేలు చెబుదామా...? ముందు ముందు మరెన్నో మంచి చిత్రరాజాలు గీయాలని TAM మనస్ఫూర్తిగా కోరుకుంటుంది.



# Our Proud Sponsors


KIDDIE ACADEMY®
EDUCATIONAL CHILD CARE

**Mamatha Dasari**

9845 Greenbelt Rd, Lanham, MD 20706
Phone: 240-241-4925 | Cell: 443-765-8382
http://KiddieAcademy.com/lanham







443-420-7131
Science Cosmos
LICENSED AFTER SCHOOL CARE
STEAM PROGRAMS (6+ Years)
howard-east@sciencecosmos.com || www.sciencecosmos.com/howard
www.facebook.com/howard.east.167
8480 Baltimore National Pike, #311 Normandy Shopping Center,
Ellicott City MD 21043

Paradise BIRYANI POINTE
Paradise Biryani Pointe
6400 Baltimore National Pike
Catonsville, MD 21228
Phone: 410-747-0080

Job Guaranteed QA Training
BvENJ Technologies
- $500 Only
- Job Guaranteed
- QA Training Manual
- Automation (QTP)
- Selenium
- Mobile Testing

BvenJ Technologies
Class Room Training in Owings Mills and Ellicott City
Phone: (703) 786-6886
http://www.bvenjtechnologies.com

https://www.facebook.com/cakewalaus/
9050 Baltimore National Pike, Ste 108, Ellicott City, MD 21043
(410) 418-4387 || (410) 418-4548
Cake Wala
CAKES, PASTRIES, PUFFS.. and MORE..

Apsara day spa
ALL IN ONE BEAUTY NEEDS
(410) 744-4600
Info@ApsaraDaySpa.com
https://www.facebook.com/apsaradayspa/

Phone: (410) 531-8070
FREETOWN ANIMAL HOSPITAL
Hickory Ridge Village Center, 6470 Freetown Rd # 240, Columbia, MD 21044
www.freetownanimalhospital.com

# ఈద్ ముబారక్





తెలుగు అసోసియేషన్ ఆఫ్ మేరీలాండ్ ఆధ్వర్యంలో రంజాన్ వేడుకలు జూన్ 24, 2018న పారడైస్ ఇండియన్ కుజీన్ లో తెలుగు సోదర సోదరీమణులందరూ ఎంతో ఆనందంగా, పవిత్రంగా జరుపుకున్నారు. ఈ పండుగను రంజాన్ అని మరియు ఈద్ అని కూడా అంటారు. అసలు రంజాన్ అనేది ఒక మాసం పేరు. ఏడాది లోని తొమ్మిదవ నెలను రంజాన్ అని పిలుస్తారు. ఇది ముస్లిం సోదరులకు ఎంతో పవిత్ర మాసం. మానవాళికి మార్గదర్శకమైన ఖురాన్ గ్రంథం అవతరించినది రంజాన్ మాసం లోనే. అదే విధంగా మానసిక, ఆధ్యాత్మిక వికాసానికి ఉపవాస వ్రతం (రోజా) ఆచరించే మాసం కూడా ఇదే. ఈ ఉపవాసం మనిషిలో మానవీయ విలువలు, సహనం, పరోపకార భావన, జాలి, కరుణ పెంపొందిస్తూ పాప కార్యాలకు దూరంగా ఉంచుతుందని మహమ్మదీయుల ప్రగాఢ విశ్వాసం.

ఈ కార్యక్రమానికి బాల్టిమోర్ ఇస్లామిక్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ మక్బూల్ హుస్సేన్ గారు విచ్చేసి పవిత్ర ఖురాన్ యొక్క గొప్పదనాన్ని, రంజాన్ యొక్క విశిష్ఠతను తెలియజెప్పారు. ఈ సందర్భంగా TAM అధ్యక్షుడు సురేష్ గెడా మాట్లాడుతూ తొలిసారిగా ముస్లిం సోదరులతో కలిసి TAM ఆధ్వర్యంలో ఈ పండుగ జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. "ఈశ్వరుడైనా అల్లా అయినా చెప్పేది ఒక్కటే.. స్నేహ భావంతో ఉండమని, సన్మార్గంలో నడవమని" అని చెప్పారు.

ఇక మటన్ బిర్యాని, హలీం, ఖీర్ తో కూడిన రంజాన్ విందును అందరూ ఆస్వాదించారు. ఈ సందర్భంగా చిన్నారులకు, మహిళలకు, మగవారికి విడి విడిగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎంతో సహకరించిన TAM సభ్యుడు షేక్ షఫి కి మరియు TAM నిర్వాహక సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.








TAM
Telugu Association of Maryland



TRISTAR REALTY, INC.
*Venkat Gurram*
*Realtor®*
*Cell: 765-702-4695*
*Office: 410-740-1050*
*Fax: 410-740-1051*
*Email: rvgurram@gmail.com*
*www.Mytristar.com*



OpenBox SOLUTIONS, INC.
2890 Carpenter Road, Suite# 2000
Ann Arbor, MI 48108
**Phone:** 734-975-1313
hr@OpenBoxSolutions.com
http://www.openboxsolutions.com

kw KELLERWILLIAMS. INTEGRITY
3290 North Ridge Rd, Ste. 150, Ellicott City, MD 21043
**Kiran Kumar**
REALTOR®
Office: 443-574-1600
Cell: 410-979-0856 • Fax: 443-574-1696
Email: kiran0506@yahoo.com
Each Office is Independently Owned and Operated



GODAVARI
Truly South Indian
**Godavari**
9011 Gaither Rd,Gaithersburg, MD 20877
**Phone**: 301-977-8600
**Email**: md@godavarius.com

AGISOL LLC
AGILE SOLUTIONS
8115 Maple Lawn Blvd Suite 350
Fulton, MD 20759
Phone: 301-775-2780
**Email**: Satyachalasani@agisol-llc.com

**CBit Technologies** "IT Service Providers"

1812 Front Street, Suite # 1816-2FS
Scotch Plains, NJ 07076.

Phone : (908) 505 9970 | (908) 663 2448 | +91-40-2714-0699
Fax : (908) 663 2449
Email : info@cbittech.com

**BEST BRAINS**
ABACUS ❖ MATH ❖ ENGLISH ❖ GK

Abacus | Maths | English | G.K

AS LOW AS $79 per month

ROCKVILLE 301-744-0000
ELLICOTT CITY 410-698-1700
GERMANTOWN 301-540-3330
OWINGS MILLS 410-324-3000

https://www.bestbrains.com

ISKCON of BALTIMORE
NEW KULINA GRAM DHAM
200 BLOOMSBURY AVE. CATONSVILLE, MD 21228
ISKCON BALTIMORE
ISKCON of BALTIMORE
NEW KULINA GRAM DHAM
200 BLOOMSBURY AVE. CATONSVILLE, MD 21228
ISKCON BALTIMORE
PerigonSoft

- ✓ IT Staffing
- ✓ Software Development
- ✓ Application Maintenance
- ✓ QA Testing
- ✓ Software Re-Engineering
- ✓ IT Training

**PerigonSoft**
10440 Little Patuxent Parkway, Suite 500, Columbia, MD 21044, USA
Phone: 410-864-8488 | Fax: 866-708-1242
Email: info@perigonsoft.com

**Todays Dental Associates**

**Providing Dental Services in Greater Baltimore area for 20 years**

http://www.todays-dental.com

***CATONSVILLE***
*832 N Rolling Rd*
*Catonsville, MD21228*
*Phone:(410)-744-7777*

***ELDRSBURG***
*2030 Liberty Road*
*Ste# 1*
*Eldersburg, MD-21784*
*Phone:(410)-781-7188*

***RANDALLSTOWN***
*8626 Liberty Road*
*Randallstown, MD-21133*
*Phone:(410)-922-3700*

# TAM Helpline

ప్రతి ఏడాది భారత దేశం నుండి ఎంతో మంది తెలుగు వారు అమెరికా వస్తూ ఉంటారు. ఇందులో పై చదువుల నిమిత్తం వచ్చే విద్యార్థులు, ఉద్యోగం కోసం వచ్చే వారు, పిల్లలను మరియు మనవడు -మనవరాళ్ళను చూడటానికి వచ్చే పెద్దలు ఉంటారు. ఇందులో మొదటి సారిగా అమెరికా వచ్చే వారు ఉండొచ్చు, లేదా మొదటి సారిగా మేరీలాండ్ వచ్చే వారు ఉండొచ్చు. ఇతర అమెరికా రాష్ట్రాల నుండి కూడా మేరీలాండ్ వచ్చే తెలుగు వారు నిత్యం ఎందరో ఉంటారు. వీరందరికీ ఎన్నో అవసరాలు, వివిధ విషయాలకు సంబంధించిన సందేహాలు ఉండొచ్చు. ఒక్కొక సారి చిన్న విషయాలయినా ఎవరిని అడగాలో తెలియని పరిస్థితి. ఇటువంటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని TAM Helpline విభాగం ఏర్పాటు చేయడం జరిగింది. TAM సభ్యులు కొందరు ఇందులో పాలుపంచుకుంటారు. ఈ సహాయ కార్యక్రమాలలో TAM అంతర్జాతీయ సేవా సంస్థ TEAMAid తోను, జాతీయ తెలుగు సంస్థలయిన TANA, NATA మరియు ఇతర సంస్థల సహకారం కూడా తీసుకుంటూ ముందుకు సాగుతుంది. ఇందులో భాగంగా మేరీలాండ్‌లో ఏదన్నా అవసరం లేదా ఇబ్బంది ఉన్న తెలుగు వారు ఈ క్రింది నంబరుకు ఫోన్ చేసిన ఎడల సముచిత సహాయం చేయడానికి లేదా సమాచారం ఇవ్వడానికి ప్రయత్నం జరుగుతుంది.

**TAM Helpline Number: +1 443 914 3332**

TAM Helpline ద్వారా చేయగల సహాయాల్లో కొన్ని:

- మేరీలాండ్ ప్రాంతానికి కొత్తగా వచ్చే వారికి పేయింగ్ గెస్ట్ మరియు రెంటల్ అపార్ట్మెంట్ కి సంబంధించిన వివరాలు.
- అమెరికా సందర్శనకు వచ్చిన తల్లిదండ్రులకు ఆరోగ్య సమస్య వచ్చిన ఎడల సరైన డాక్టర్ల సమాచారం అందజేయడం. వారికి తొందరగా అపాయింట్‌మెంట్ దొరికే విధంగా కృషి చేయడం.
- అమెరికాలో మరణించిన తెలుగు వారి దేహాలను భారత దేశం చేర్చడానికి కావలసిన సమాచారం మరియు తోడ్పాటు.
- గృహహింస కు గురయిన వారికి అవసరమైన సమాచారం అందించడం.
- తీవ్ర వర్షాల వల్ల కానీ ఇతర కారణాల వల్ల కానీ ఇంటిలో ఇబ్బందులు ఎదురయిన వారికి తగిన విధంగా మానవ సహాయం చేయడం.

ఇంకా మరిన్ని విషయాల్లో తాము చేయగలిగినంత సహాయం చేయడానికి TAM Helpline సభ్యులు శాయశక్తులా ప్రయత్నిస్తారని మాట ఇస్తున్నాము.

# TAM వంటిల్లు

## కొత్తు పరాటా





- నూకల కొండల్

**కావలసిన పదార్థాలు:**

4 పరాటాలు
2 ఉల్లిపాయలు (తరిగినవి)
1 పెద్ద టమాటా (తరిగినది)
2 పచ్చి మిరపకాయలు (తరిగినవి)
1 కాప్సికం (తరిగినది)
1/2 కప్పు తరిగిన కూరగాయలు (ఏవైనా)
కొంచెం పసుపు
1/2 స్పూను కారం
1/2 స్పూను మిరియాల పొడర్
కరివేపాకు
1 కొత్తిమీర కట్ట
తగినంత ఉప్పు



**తయారు చేయు విధానం**

1. పెనం వేడి చేసి ఒక స్పూను నూనె వేసి దాని మీద పరాటా వేడి చేయండి.



2. ఒక చాకు ఉపయోగించి పరాటాను చిన్న ముక్కలుగా కత్తిరించండి.



3. ఒక పాన్ లో నూనె వేసి, అందులో పచ్చి మిరప కాయలు, కరివేపాకు, ఉల్లిపాయ ముక్కలు వేసి కొంచెం వేగే వరకు ఉంచాలి.



4. అందులో టమాటా, కాప్సికం వేసి టమాటా బాగా మెత్తబడే వరకూ వేయించాలి.



5. ఇప్పుడు వెజిటేబుల్స్ వేసి, పసుపు  చల్లి, తరిగిన పచ్చి మిరప వేసి కలపాలి.

6. కొంత సేపు వేగాక, ఇందులో ఇందాక ముక్కలు చేసి ఉంచిన పరాటా కలపండి.





7. ఇప్పుడు కొంచెం మిరియాల పొడి ఇందులో కలిపి కొంచెం రోస్ట్ అయ్యే దాకా వేగనివ్వండి. ఇంకెందుకు ఆలస్యం... అంతా సిద్ధం. వేడి వేడి గా ఇంటిల్లిపాదికీ కొత్తు పరాటా వడ్డించండి మరి..



# Our Proud Sponsors


PACE COMPUTER SOLUTIONS

- ✓ Oracle Applications Consulting
- ✓ SOA/BPM/Integration
- ✓ Enterprise Portal
- ✓ Information Management
- ✓ PeopleSoft Upgrade
- ✓ Health IT

**PACE Computer Solutions, Inc**

10500 Little Patuxent Pkwy, Suite # 310, Columbia, MD 21044
**Phone**: (443) 539-0290
**Fax** : (443) 539-0292
**Email**: info.us@pace-solutionsinc.com

SOFTRAMS

**SOFTRAMS, LLC**
www.softrams.com

- ➢ Portals
- ➢ Data Analytics
- ➢ Big Data Intake & Mining
- ➢ Analytics & App Development
- ➢ SOA & Systems Integration
- ➢ BPM

161 Fort Evans Road NE, Suite # 205, **Leesburg, VA** 20176
Phone : 571.918.8977 | Fax : 703.879.7589 | Email : info@softrams.com

2520 Lord Baltimore Dr. Suite #H, **Windsor Mill, MD** 21244
Phone : 571.918.8977 | Fax : 703.879.7589 | Email : info@softrams.com

POLAR

- ✓ Strategic Solutions
- ✓ Digital Technologies
- ✓ Business Intelligence
- ✓ Quality Assurance
- ✓ Staff Augmentation
- ✓ BPO Services


**POLAR IT**

6095 Marshalee Drive, Suite 250
Elkridge, MD 21075
Tel: (410)-981-9981
Fax: (410)-540-9909
E-mail: contactus@polarits.com

Estate Home Realty

estatehome.realty@gmail.com
240-200-4009

New SIDDHIVINAAYAK TEMPLE
1001 Stewart Line, NE, Glen Burnie. MD. 21060
410 - 766 - 1003, Email : siddhivinaayak2017@gmail.com, www.siddhivinaayak.org



410 - 766 - 1003

Streams Inc

❖Consulting
❖Recruitment
❖Placement

100 West Road, Suite 300
Towson MD 21204
(410)929-7087 (Main)
(410)988-3207 (Fax)

Children's Manor
MONTESSORI SCHOOL
4465 Montgomery Rd, Ellicott City, MD 21043
**Phone:** (410) 461-6070
**Email:** ellicottcity@childrensmanor.com
http://www.childrensmanor.com/ellicottcity/

ENTMatrix, Inc.
3448 Ellicott Centre Dr., Suite # 204,
Ellicott City, MD 21043
**Phone:** (410) 881-0455
**Email:** hr@entmatrix.com
http://www.entmatrix.com

**Soma Barman,** Realtor
9251 Baltimore National Pike, Suite D
Ellicott City, MD 21042
Phone: 410-465-6900
Fax: 410-465-6922



THE BOB LUCIDO TEAM
of Keller Williams Integrity
INTEGRITY. KNOWLEDGE. RESULTS.


Royal Swan Decorations
Make your Event Memorable
Email: RoyalSwanDecorations@gmail.com
Phone: 571-352-7008 / 443-219-7048

# TAM Patrika CROSSWORD

Please send your answers to tampatrika@tamaryland.org with-in 30 days after the release date of TAM Patrika.

- Answers received after 30-days of TAM Patrika release will not be considered.
- Participants must be of Telugu origin residing in Maryland, USA.
- Please encourage your kids to work on this.
- First 3 winners will be given a 10-dollar gift card each.
- Answers, Winners names, and names of all people who have correctly answered will be announced in the next edition of TAM Patrika.
- Who ever sends the correct answers earlier to the above mentioned email address will be considered as winners.
- If no one answers all the questions correctly, winners will be decided based on most number of correct answers.
- TAM Patrika reserves the right to select the winners.
- Any questions related to this can be sent to **tampatrika@tamaryland.org.**

## TAM Patrika CROSSWORD - July, 2018




### ACROSS

1. No Car? No Problem? Call them (4)
4.Synonym (7)
7.Wonder Child (7)
9.Insufficient (6)
10.Dedicated (7)

### DOWN

2. Precious Gem Stone (7)
3.Strong Dislike (7)
5.Sound (5)
6.Extremely unpleasant (8)
7.Request (6)
8.Get Better (7)

# EXECUTIVE COMMITTEE - CHAIRS


Rajasekhar Cherukuri
TAM Patrika


Archana Kathi
Cultural


Bhagath Yarlagadda
Food Committee


Sombabu Mullapudi
Membership


Srini Dama
TAM Creative IT


Sainath Bandari
Event Management


Kishore Korrapati
Sports


Kiran Talluri
Election


Swathi Ranga
Social Media


Anitha Muthoju
Womens Forum


Madhavi Kaipa
Financial Audit


Shyamala Tirunagari
Hospitality


Sujatha Srinivas
Decoration


Srinivas Potu
Spiritual


Apparao Pathuri
Telugu Literature


Smitha Bodepudi
Kids Activities


Vamshi Gandham
Photography


Harish Kukatla
By-laws


Harsha Peramaneni
Volunteer Services


Srinadh Kandru
Facility Services


Kondal Nookala
Community Services


Vamshi Ingu
Transportation


Vijay Aluru
Awards Committee


Haritha Chintapally
Womens Sports

# EXECUTIVE COMMITTEE
## Co-Chairs



**Ravi Kopparapu**
TAM Patrika



**Srini Pigilam**
Cultural



**Bharath Reddy Vatti**
Food Committee



**Kiran Kumar Chandra**
Event Management



**Mrudula Mallina**
Womens Sports



**Ramarao Tulluri**
Sports



**Hari Kothurthi**
Election



**Venu Mandava**
Sports



**Ram Sista**
Volunteer Services



**Srini Tirumalasetti**
Finance Audit




**Ravi Dasari**
Community Services



**Bindu Tadivaka**
Social Media



**Rajasekhar Gudla**
Social Media



**Baby Reddy Seelam**
Hospitality



**Shafi Syed**
Awards Committee



**Shanti Kuppili**
Photography

# రచనలకు ఆహ్వానము

TAM పత్రిక గత సంచిక మీరు చదివి ఆనందించారు అని ఆశిస్తున్నాము.

(http://www.tamaryland.org/tam-patrika-details.html).

TAM పత్రిక ప్రతి మూడు నెలలకు ఒకసారి వెలువడుతుంది. ఔత్సాహిక రచయితలు, రచయిత్రులు మీ కలం కదిపి మీ ఆలోచనలు పంచుకోవడానికి TAM పత్రికను వేదిక చేసుకుంటారని మేము ఆశిస్తున్నాము.

మీకు వ్రాసే అలవాటు వున్నా..వ్రాయాలని మనసులో కోరిక వున్నా..TAM పత్రిక మిమ్ము వెన్నంటి ప్రోత్సహిస్తుంది. కింద పేర్కొన్న నియమాలు పాటిస్తూ, మీ ఆలోచనలు మాకు ఈ మెయిల్ ద్వారా tampatrika@tamaryland.org కు పంపించండి....తెలుగు భాష ఉన్నతికి తోడ్పడండి.

1) అమెరికాలో తెలుగు ప్రజల రోజు వారీ జీవితంలో ప్రతిబింబించే సమస్యలను స్పృశిస్తూ, వాటికి మీకు తోచిన పరిష్కారాలు సూచిస్తూ ఉండేవీ, చక్కటి తెలుగు హాస్యంతో కూడినవి, తెలుగు మహనీయుల జీవిత చరిత్రల గురించినవి, తెలుగు భాష ఉన్నతిని కోరుతూ తెలుగు సంస్కృతీ సంప్రదాయాలకు ప్రోత్సాహం అందించేలా ఉండే వాటికి ప్రాధాన్యత ఇవ్వబడును.

2) మీరు వ్రాసే విషయాలు ఎవరికీ ఇబ్బంది కలిగించకూడదు. అందరి మనోభావాలను గౌరవించేలా వుండాలి. ఏ కులాలను, మతాలను కించపరిచేలా ఉండకూడదు.

3) మీరు మాకు పంపే ఆర్టికల్స్ మీ సొంతం అని హామీ పత్రం జతపరచాలి. ఇతరుల నుంచి స్ఫూర్తి పొంది వ్రాసే వాటికి references ఇవ్వాలి.

4) మీరు వ్రాసేవి తెలుగులో ఉంటే మంచిది. తెలుగు టైపింగ్ కొరకు www.lekhini.org లేదా మరేదైనా online టైప్ రైటర్ సదుపాయం ఉపయోగించుకోండి. చేతి వ్రాతతో పంపే వారు చక్కటి దస్తూరితో వ్రాసి స్కాన్ చేసి పంపగలరని మనవి.

5) TAM పత్రిక ప్రతి మూడు నెలలకు ఒకసారి మొదటి తారీఖున వెలువడుతుంది. మీ అమూల్యమయిన ఆర్టికల్స్/కథలు/కవితలు మాకు 15 రోజుల ముందుగా అందేట్లు చూడండి.

6) మీ ఆర్టికల్స్ ప్రచురణకు స్వీకరించబడితే మీకు ఈ మెయిల్ ద్వారా తెలియజేయబడుతుంది.

7) ప్రచురణ తుది నిర్ణయం సంపాదకులదే. ఏ కారణం చేతనయినా మీరు పంపిన ఆర్టికల్స్/కథలు/కవితలు మీరు కోరుకున్న సంచికలో మేము ప్రచురించలేకపోయిన ఎడల, తదుపరి సంచికలో ప్రచురించే ప్రయత్నం చేస్తాము.

ఈ మెయిల్: tampatrika@tamaryland.org

TAM పత్రిక వెలువడు నెలలు (January, April, July, October)

**తెలుగు అసోసియేషన్ ఆఫ్ మేరిలాండ్**